ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 05, జూన్ 2025 16 పేజీలు



# ప్రజలకు అందించిన సేవలకు ధన్యవాదాలు..

## 12 మంది ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రస్థానం కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, జూన్ 04, ప్రభాత వార్త :

దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

16లో

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి


## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

16లో









## వార్త ఎఫెక్ట్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.!

**వైద్య అధికారుల హాజరు పట్టిక తనిఖీ, కొందరు సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం.!**

**హాజరుకాని సిబ్బందిపై చర్యలు తీసుకోండి.!**

**ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ.**

*తిరుమలాయపాలెం, జూన్ 04 (ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు పల్లె దావఖానలలోని వైద్యం ప్రజలకు అందడం లేదనే శీర్షికతో వార్త దినపత్రికలో ఇటీవల వార్త ప్రచురితం కాగా, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం తిరుమలాయపాలెం మండలంలోని ప్రాథమిక మరియు కమ్యూనిటీ హెల్త్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది యొక్క హాజరు వివరములు పరిశీలించారు. కొందరు సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకుని, టెస్టింగ్ కిట్స్, మందులు ఇండెంట్ ముందుగానే జిల్లా కేంద్రం నుంచి తెచ్చుకొని అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య ఉప కేంద్రాలలో గ్రామ కూడళ్లలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వైద్యం నిమిత్తం హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు త్రాగునీరు, టాయిలెట్స్ నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని సూచించారు.

వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.

తిరుమలాయపాలెంలోని ఆరోగ్య కేంద్రాలతో పాటు పల్లెదవఖానలలోని ఏ.ఎన్.ఎం లతోపాటు ఎం.ఎల్.హెచ్.పిలు సక్రమంగా విధులకు రాకపోవడంతో, పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందడం లేదనే శీర్షికతో వార్త దినపత్రికలో ఇటీవల వార్త ప్రచురితం కాగా, బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కమ్యూనిటీ హెల్త్ కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్రీజ తనిఖీ చేయగా వాస్తవాలు బయటపడ్డాయి. అప్పటికే కొందరు సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో, ఆమె వారిపై మండిపడ్డారని. హాజరుగాని సిబ్బందిపై అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరినట్టు మండల అధికారులు తెలిపారు.

**పల్లెదావఖానలు, ఉపకేంద్రాలు కూడా తనిఖీ చేయాలంటున్న, ప్రజాసంఘాల నాయకులు**

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ బుధవారం మండల కేంద్రంలోని అకస్మికంగా తనిఖీ చేయడం ద్వారానే వైద్య సిబ్బంది విధులకు హాజరయ్యాయి సమయం తెలిసిందని, అలాగే మండలంలోని సుబ్లేడు ప్రాథమిఆరోగ్య కేంద్రంతో పాటు వాటి పరిధిలోని పల్లె దవఖానాలను కూడా తనిఖీ చేయాలని, వాటిలో విధులు నిర్వహించే కొందరు సిబ్బంది, ఒంటిపూట విధులకే పరిమితం అవుతున్నారని, మధ్యాహ్న సమయంలో తనిఖీలు నిర్వహిస్తే తప్పకుండా వైద్య సిబ్బంది ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో తెలుస్తుందని మండల కేంద్రంలోని ప్రజాసంఘాల నాయకులు కోరారు. అదనపు కలెక్టర్ తనిఖీలు నిర్వహించే సమయంలో యం.పి.డి.ఓ. సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే

**- పనిచేసే ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయి**

**- పార్టీ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



*రఘునాథపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలపార్టీ అని, పార్టీ కోసం పని చేసే ప్రతీ ఒక్కరికి తప్పకుండా అవకాశాలు వస్తాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సమర్థులను ఎంపికచేసి బలమైన నాయకత్వాన్ని తయారుచేయాలని, నాయకత్వ వరంగా పార్టీని బలోపేతం చేయడమే తనకు ముఖ్యంఅన్నారు. పదవులకు సీనియార్టితోపాటు సమర్థత కలిగిన అర్హులకు పదవులు అందచేయాలని, పనిచేసే వారికే అవకాశాలు వస్తాయని పైరవీలు ఉండవని స్పష్టంచేశారు. నా ఏజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, నియోజకవర్గంలో నీటి పారుదలతోపాటు విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఆయకట్టు పెరిగి ధాన్యంత దిగుబడి "మరింత పెరుగుతుందని, ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ ఏర్పాటుకు 148కోట్లు మంజూరు. అశ్వరావుపల్లి కుడికాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాలగణపురం మండలాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. చిల్పూర్, వేలేరు మండలలోని ఎగువ ప్రాంతాలకు మల్లన్న గండి ఎత్తిపోతలకు 1045 మంజూరు తెచ్చుకున్నామన్నారు. జూలైలోపు మల్లన్న గండి ఎత్తిపోతల పనులు పూర్తిచేసి ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందింస్తామన్నారు. అదేవిధంగా ఘనపూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తీసుకురావడం జరిగిందని, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీ సెస్ కాంప్లెక్స్ ను నిర్మించుకో బోతున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటానని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనవద్దకు రావాలని కార్యకర్తలకు సూచించారు.

**పార్టీ బలోపేతానికి యువకులు,మహిళలు ముందుకు రావాలి..: జిల్లా పరిశీలకులు లింగం యాదవ్**

కార్యకర్తల సహకారం తోనే పదవులు అనుభవిస్తున్నామని, అందుకే పార్టీ మీ దగ్గరికి వస్తుందని, పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కార్యకర్తలను నాయకులుగా తయారు చేయడమే పార్టీ ఉద్దేశం మని జిల్లాపరిశీలకులు లింగం యాదవ్ అన్నారు. కడియం శ్రీహరి లాంటి వాల్లు కాంగ్రెస్ పార్టీ లోకి ఎందుకొచ్చారో కెసిఆర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. నలభై రెండు శాతం సిఎం రేవంత్ రెడ్డి బిసిలకు ఇస్తున్నాడని, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత రేవంత్ రెడ్డిదని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో పాటు వైద్య,విద్య ఉచితంగా అందించే విధంగా సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఒక దళితున్ని ఉపముఖ్యమంత్రి ని చేసిన ఘనత కాంగ్రెస్ ది.. వచ్చే సంస్థాగత ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ మొత్తం కాంగ్రెస్ జెండా ఎగరాలె అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, పిఎస్ సిఎస్ చైర్మన్ అయిత జయరాములు, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ, కావటీ భాస్కర్, వివిధ గ్రామాలపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ,నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా విత్తన విక్రయాల అక్రమాలు, నకిలీ పురుగు మందుల విక్రయాల కట్టడికై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ క్షేత్రస్థాయిలో దృష్టి సారించారు. అనుక్షణం వ్యవసాయ శాఖ అధికారులను అప్రమత్తం చేస్తూ అకస్మాత్తుగా విస్తృత తనిఖీలు చేపట్టే విధంగా జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు.

**ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ కూడా ప్రభుత్వ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వవలసిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకము తీసుకోవాలని ఆదేశించారు. ఇట్టి బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638, ఎంటియు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న ఈ రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడవలసిందిగా కోరారు. ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు, కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. విక్రయదారులను సున్నితంగా హెచ్చరించారు. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.



**చట్టాలు ఉల్లంఘించినచో కఠిన చర్యలు ఉంటాయి..సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అమాయక రైతులకు కల్తీ,నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుమందుల విక్రయాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని, జిల్లాలోని రైతు శ్రేయస్సు తమకు ముఖ్యమని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఎన్.రవీందర్ డిఎస్పీ, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోఫోర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాల షాపుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





ప్రభుత్వ ఆసుపత్రులపై అన్ని వర్గాల ప్రజలకు ప్రగాఢ విశ్వాసాన్ని కల్పించాలని, రోగులకు మానవత దృక్పతంతో సేవలు అందించాలని అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులవైపు ప్రజలు చూస్తారని వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించి సర్కారు ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యులను అదేశించారు. బుధవారం హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో అడుగుపెట్టిన వెంటనే వివిధ విభాగాలలో ఉన్న డయాలసిస్ కేంద్రం, ఐసియు, ఓపి వార్డులను నిశితంగా పరిశీలించారు. అనంతరం నవజాత శిశువుల వార్డు సందర్శించి, చిన్న పిల్లలకు వచ్చిన వివిధ ఆరోగ్య సమస్యల పట్ల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లేబర్ రూం, వార్డులను సందర్శించి, గర్భిణీ స్త్రీలు, బాలింతలతో కలెక్టర్ చాలాసేపు మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి, అక్కడికి వచ్చే మహిళలకు భరోసా కల్పించాలన్నారు. ఇతర వార్డులను సందర్శించి, రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి స్థితిగతులపై సమావేశం మందిరంలో కలెక్టర్ పమేలా సత్పతి వైద్యులను, వైద్యసిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీలను సమర్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని, సాధారణ ప్రసవాలకు అత్యధిక ప్రాదాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని వైద్య సహాయం అవసరమనుకుంటే గర్భిణీలను ప్రసవ గడుపుకంటే ముందే ఆసుపత్రిలో ముందస్తుగా చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఆప్తమాలజీస్ట్, రేడియాలిస్ట్, డెంటిస్ వంటి విభాగాల వారిగా ఓపిల సంఖ్యను పరిశీలించారు. నెల వారి నివేదికలను సమీక్షించారు. వైద్యులు, వైద్య సిబ్బంది రోగుల పట్ల మానవీయ కోణంలో వ్యవహరించి, వారికి సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ మెడికల్ షాపులలో వేల రూపాయల ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ విచారం వ్యక్తం చేసారు. ముఖ్యంగా బిపి, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికి ప్రైవేట్‌లో కొనుగోలు చేయడం దురదృష్టకరమని ఆమె అన్నారు. ఈ మందుల కొనుగోలుపై ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా వైద్యులు కృషి చేయాలని ఆమె సూచించారు. నవజాతి శిశువులు పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళా కాంపును వెంటనే ప్రారంభించాలని, మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి, క్యాంపులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ హెల్త్ క్యాంపుల ద్వారా సుమారు 50వేల రూపాయల ఖర్చు చేసే 47రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం గ్రామీణ, పట్టణ మహిళల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. 40 సంవత్సరాల వయస్సు దాటిన మహిళకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి బిపి, షుగర్, థైరాయిడ్ వంటి వారికి మందులు అందించాలని ఆన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డిసిహెచ్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిండెంట్ నారయణ రెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటి డిఎం ఆండ్ హెచ్‌వో చందు, ఆర్డివో రమేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్యలతో పాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గందరగోళం

- -నర్సులు, నర్సింగ్ సూపరిండెంట్ మధ్య ఘర్షణ
- -కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నర్సింగ్ సూపరిండెంట్
- -ఆసుపత్రి సూపరిండెంట్ కు ఫిర్యాదు చేసిన మేల్, ఫిమేల్ నర్సులు
- -ఉన్నత అధికారుల దగ్గరికి వెళ్లిన నర్సుల పంచాయతీ
- -విచారణ అధికారిగా జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మేల్ నర్సులు, పిమెల్ నర్సులు, నర్సింగ్ సూపరిండెంట్ కళావతి మధ్యన కొద్ది రోజుల నుండి వాగ్వాదాలు, ఘర్షణలు నడుస్తున్నాయి. కాగా ఈ ఘర్షణలు చిలికి చిలికి గాలి వానలా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ,ఆసుపత్రి సూపరిండెంట్ సుమన్,,చివరికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఫిర్యాదు తో పాటు, పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడంతో వీరి ఘర్షణ రోడ్డుపై పడడంతో ఇందులో ఎవరిది ఎంతవరకు తప్పులు ఉన్నాయో, ఎవరిపై చర్యలు తీసుకుంటారో నని పలువురు వేచి చూస్తున్నారు.కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూరు క్యాంపు లో గల మాతా శిశువు ఆరోగ్య కేంద్రంలో ఆడ నర్సులు ,మగ నర్సులు, నర్సింగ్ సూపరెండెంట్ కళావతి మధ్య గత కొద్ది రోజుల నుండి పలు విషయాలలో ఘర్షణలు జరుగుతున్నాయి.దీంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న మేల్ నర్సులు , ఫిమేల్ నర్సులు, నర్సింగ్ సూపర్డెంట్ కళావతి మధ్య డ్యూటీలో విషయంలో రోగుల చికిత్స ల విషయం తో పాటు కొన్ని ఇతర విషయాలలో బేధాభిప్రాయాలు వచ్చినట్లు దీంతో నర్సింగ్ సూపర్డెంట్ కళావతి మేల్ నర్సులు హాస్పిటల్ గదులలో మద్యం సేవిస్తున్నారని, సిగరెట్లు తాగుతున్నారని నిబంధనలను వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని 15 మంది మేల్ నర్సులను ఆస్పత్రి సూపరిండెంట్ సుమన్ అనుమతితో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో గల జిల్లా ఆసుపత్రికి పంపించారు. ఈ విషయం తెలిసిన కొందరు మేల్ నర్సులు నర్సింగ్ సూపర్డెంట్ కళావతి పై అగ్రహం వ్యక్తం చేసి గదిలోకి వచ్చి తనను అసభ్య పదజాలంతో దూషించారని కలెక్టర్ కు , ఎమ్మెల్యే కు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలిసిన మేల్ ,ఫిమేల్ నర్సులు నర్సింగ్ సూపర్డెంట్ కళావతి అన్ని విధాలుగా వేధిస్తున్నదని ఆసుపత్రి సూపరిండెంట్ సుమన్ కు ఫిర్యాదు చేశారు . నర్సింగ్ సూపరిండెంట్ కళావతి కలెక్టర్ సత్యప్రసాద్ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఏమిటని ఏమైనా ఉంటే ఆసుపత్రి సూపరిండెంట్ మధ్యన మాట్లాడుకోవాలని మెల్ ,ఫిమేల్ నర్సులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారుఅలాగే మెల్ ,ఫిమేల్ నర్సులు నర్సింగ్ సూపర్డెంట్ కళావతి అనవసరంగా ఘర్షణ పడుతున్నదని మేము ఎలాంటి తప్పు చేయలేదని అంటూ ఆసుపత్రి సూపర్డెంట్ సుమన్ కు ఫిర్యాదు చేశారు.ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జెడ్పి సీఈవో గౌతంరెడ్డినీ విచారణ అధికారిగా నియమించి మాత శిశువు ఆసుపత్రిలో మేల్ ,ఫిమేల్ నర్సులు ,నర్సింగ్ సూపర్డెంట్ కళావతి మధ్యన చోటు చేసుకున్న ఘర్షణ విజయాన్ని పూర్తిస్థాయిలో విచారించి నివేదిక అందజేయాలని ఆదేశించారు.దీంతో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న వారితో పాటు, పలువురుని విచారిస్తున్నట్లు సమాచారం.ఇట్టి ఘర్షణ విషయంలో ఎవరిపై వేటు పడుతుందో నని పలువురు వేచి చూస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రైవేటు బ్యాంకుల వత్తిల్లు...

- - ఆత్మహత్యకు పాల్పడ్డ మహిళ..
- - మహిళ పరిస్థితి విషమం ఖమ్మం తరలింపు...
- - బ్యాంకులుపై చర్య తీసుకోవాలి సిపిఐ డిమాండ్...

సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త :



గ్రామాల్లోని ప్రజల యొక్క ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని సత్తుపల్లిలో ప్రైవేట్ బ్యాంకులు ముందుగా అవసరానికి కావాల్సిన డబ్బులు ఇచ్చి తర్వాత అధిక వడ్డీలు వసూలు చేస్తూ పేద ప్రజల్ని అప్పులు ఊబిలో కూర్చుతూ ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న తీరు పట్టణంలో వెలుగు చూసింది. ఏంసూరు గ్రామానికి చెందిన బేగం అనే మహిళ టాటా స్టార్టింగ్ బంధ ను బ్యాంకు లలో అప్పు తీసుకోగా తిరిగి సక్రమంగా కట్టుకుంటా వస్తున్నప్పటికీ అనారోగ్య కారణంగా ఒక నెల చెల్లించకపోయేటప్పటికి ఆమెపై ఈ బ్యాంకు లు తీవ్ర ఒత్తిడికి తీసుకురావడంతో అమ్మాయి చేసేది లేక బుధవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాపాయ స్థితిలో సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మహిళ పరిస్థితి విషమంగా ఉంటంతో ఇక్కడి నుంచి ఖమ్మం ఆస్పత్రికి తరలించినట్లు సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ తెలిపారు. మహిళను అప్పు కట్టలేదని ప్రైవేట్ బ్యాంకులు వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన పై ప్రైవేటు బ్యాంకులు పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. టాటా స్టార్టింగ్ బంధన్ ప్రైవేట్ బ్యాంకులపై చర్యలు తీసుకొని కారణమైన అధికారులపై కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేస్తున్నారు. బేగం టాటా స్టార్టింగ్ బంధన్ బ్యాంకుల వద్ద అప్పు తీసుకుని నెలల సక్రమంగానే చెల్లిస్తుంది ఈ మధ్యకాలంలో ఆమెకు అనారోగ్యం కారణంగా ఒక నెల ఈఎంఐ చెల్లించకపోవడంతో ఆమె ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆమె ను అసభ్య పదజాలంతో దూషిస్తూ నీవు అప్పు కట్ట లేకపోతే నీవు చచ్చిపోతే ఇన్సూరెన్స్ వస్తుందని అది కంపెనీకి యాడ్ అవుతుందని నీవు సచ్చి అయినా సరే అప్పు కట్టాలని వేధించడంతో ఆమె మానసిక వేదంతో అవమానం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సిబ్బందిపై అత్యా నేరం కేసు నమోదు చేయాలని దండు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రైవేటు బ్యాంకులో ఆగడానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేంసూర్ మండల నాయకులు కిన్నెర మారయ్య సంతోష్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# కనబడుడుట లేదు

పాల్వంచ క్రైమ్, జూన్ 4 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రూరల్ పరిధిలోని జగన్నాథపురం గ్రామ నివాసి అయిన ధర్మసోత్ సంతోష్, తండ్రి పేరు రాందాస్ వయస్సు 25 సంవత్సరాలు అనే అతను గత నెల 27 05 2025 రోజు న పని కోసం అని ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంకా ఇంటికి రాలేదు. కావున పైన ఫోటోలో ఉన్న వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్. సెల్ 87126 82053 కు తెలపగలరు.

# నిరుద్యోగులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు సన్నాహాలు

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ప్రభుత్వం ద్వారా ఉద్యోగ ప్రకటనలు వెలువడగానే గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా ఎస్సై, పోలీస్, డీఎస్సీ మరియు ఇతర గ్రూప్ వన్ పరీక్షలకు సన్నద్ధం చేయడానికి నిష్ణాతులైన కోచులతో త్వరలో శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం శిక్షణ తీసుకునే గిరిజన యువతీ యువకులకు ఉచిత వసతి మరియు భోజనం సౌకర్యం, శిక్షణ నేర్పించే కేంద్రాలు వైటిసి, పిఈటిసి, ఎన్ఆర్సిలోని ఖాళీగా ఉన్న రూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా వివిధ గ్రూపులకు నిష్ణాతులైన కోచులు నియమించి వారు ఏ గ్రూపులలో పాల్గొంటారు వాటికి సంబంధించిన పూర్తిస్థాయి శిక్షణ అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఉద్యోగానికి సంబంధించిన ప్రభుత్వ ప్రకటనలు వెలువడగానే తప్పనిసరిగా పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని అన్నారు. అనంతరం పిఎంఆర్సి భవనములో రెండవ విడత ఉద్దీపకం బుక్ లెట్స్ కు సంబంధించిన డాటా వివరాలను డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ను అడిగి తెలుసుకొని, ఈనెల 10 తేదీ వరకు పూర్తిస్థాయి డాటా తయారు కావాలని, రెండు రోజులు తప్పు ఒప్పులు సరిదిద్దిన తర్వాత వాటిని ప్రింటింగ్ పంపించి ఈనెల 25 వరకు అన్ని పాఠశాలలకు పంపించి విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని అలాగే టీచర్లకు కూడా తప్పనిసరిగా రెండో విడత ఉద్దీపకం బుక్లెట్స్ ఇవ్వాలని, 50 బుక్లెట్లు పీఎంఆర్సి భవనంలో అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలో నిర్మాణం చేపడుతున్న సెటిల్ కోర్ట్ మరియు ఇండోర్ క్రీడాస్థలంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి ఈ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో షటిల్ కోర్టు నిర్మాణం చేపట్టాలని, ఇండోర్ క్రీడా స్థలం కు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమేష్, క్రీడల అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన

**-దుమ్ముగూడెం మండలంలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాలలకు అవగాహన**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఆర్వై మరియు వీఎఫ్ఎఫ్ వోఆర్డీ సంయుక్తంగా దుమ్ముగూడెం మండలంలోని పర్యావరణ పరిరక్షణకై బాలలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం, అంజిపాక, బట్టిగూడెం, మానెగట్టు, పైడిగూడెం గ్రామాల్లో చైల్డ్ కలెక్టివ్ పిల్లలు, కిషోర బాలికలు, ఎఫోర్ట్ టీంతో కలిసి గ్రామాల్లో పండ్ల తోటలు, కూరగాయల తోటలను సందర్శించి పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకాలపై పిల్లలకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మొక్కలను నాటారు. భూమి కలుషిత కాకుండా, పర్యావరణం కలుషితం కాకుండా మొక్కలను నాటి వారిని సంరక్షించి, పరిరక్షించాలని ఎఫోర్ట్ కో.ఆర్డినేటర్ భట్టి సురేష్ పిల్లలకు అవగాహన కల్పించారు. ఒక భూమి,ఒక పరిష్కారం, మొక్కలను కాపాడుదాం, చెట్లను కాపాడుదాం అనే పేరుతో సీఆర్వై, ఎఫోర్ట్ సంస్థలు రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, అండమాన్, నికోబార్ దీవుల్లో, దాదాపు 100 గ్రామాల్లో 2000ల మంది చిన్నారులతో కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 4,5 తేదీన ఈ క్యాంపయన్ ఖార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని సీఆర్వై తమ ప్రాజెక్టు బృందం దుమ్ముగూడెం మండలంలో ఆయా గ్రామాల్లో గల చిన్నారులతో ఈ కార్యక్రమం నిర్వహించింది. పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాల్లో, గ్రామపంచాయతీలలో ఇండ్ల వద్ద మొక్కలు నాటడానికి అవసరమైన మొక్కలను పంపిణీ చేయాలని కోరుతూ గ్రామపెద్దలకు చిన్నారులు తమ వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం.నాగేంద్రబాబు, కే.లక్ష్మి, రైతులు, పెనుబల్లి గంగరాజు, మడక్క సత్తిబాబు, చైల్డ్ కలెక్టివ్ బాలలు, కిషోర్ బాలికలు, క్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగు గుంతే ...ఆదమరిస్తే అంతే

**-తరచూ ప్రమాదాలు గాయపడుతున్న ప్రయాణికులు**

**-దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్న చిరు వ్యాపారస్తులు**

**-పట్టించుకోని అధికారులు**

**బూర్గంపహాడ్, జూన్ 5 ,(ప్రభాతవార్త):**



అడుగడుగు గుంతె ఆదమరిస్తే అంతే అది ఎక్కడో కాదు తెలంగాణ ఆంధ్ర సరిహద్దులోని ఉన్న రోడ్డు గుంతల మయంగా మారి తరచూ ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. బుర్గంపహాడ్ మండల కేంద్రం నుండి కొల్లు ప్రాంతం వరకు ఆంధ్ర కెళ్లే రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి కొల్లు ప్రాంతం వరకు సుమారు అర కిలోమీటర్ బీటీ రోడ్డు మోకాళ్ళ లోతు గుంటలు పడి పలు వాహనాలు పల్టీ కొట్టి పలువురికి తీవ్ర గాయాలైన సందర్భంగా అనేకం ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి వాహనాలు రద్దీతో దుమ్ము దూళి లేసి రోడ్డుకి రెండు వైపులా ఉన్న చిరు వ్యాపారస్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని చిరు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క వర్షాలు పడటంతో గుంటల్లో నిలిచిన మురుగునీరుతో బస్సులు, లారీలు వచ్చే క్రమంలో నీటి గుంటలో టైర్లు పడటంతో మురుకు నీళ్లు చింది పక్కనే ఉన్న షాపులపై పడడంతో వస్తువులు, తిను బండారాలపై పడటంతో వ్యాపారస్తులు తలలు పట్టుకుంటున్నారు. అద్వానంగా రహదారి గుంతల మయంగా మారిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పై పలువురు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు గాఢ నిద్రపోతున్నారంటూ వాహనదారులు , ప్రయాణికులు విమర్శిస్తున్నారు. కనీసం గుంటలలో తట్టెడు మట్టి పోసే నాధుడే కరువయ్యాడని పలువురు ఆ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకుండా ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండల ప్రజలు ఆ శాఖ పనితీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదకర గోతులను వెంటనే మరమ్మతులు చేయించాలని వాహనదారులు మండల ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందిస్తారా లేదో వేచి చూడాలి.

## జూన్ 6న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి -వ్యకాస

**సారపాక, ప్రభాతవార్త :**

ఉపాధి హామీ సమస్యలపై, ఇతర అంశాల సమస్యలపై ఈ నెల 6న జరిగే జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సారపాకలోని సుందరయ్యనగరంలో జరిగిన గ్రామ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ఇందిరమ్మ ఇల్లు గ్రామసభల్లో ప్రకటించి నోటీసు బోర్డులో పెట్టిన ఇల్లు తారుమారు చేశారని, అదేవిధంగా ఆత్మీయ భరోసా రూ.12వేలు గ్రామసభలో అర్హత కలిగిన వాళ్ళని ఎంపిక చేసి ప్రకటించి అవి ఈరోజుకి ఇవ్వలేదని వాపోయారు. కావున జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ ముట్టడికి బూర్గంపహాడ్ మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు పాపినేని సరోజన, కొవులురి నాగమణి, మీనా, సాధిక ,మారెమ్మ, శివ, పద్మ, రాధా, దమయంతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ నిమిత్తం ఆర్థిక సహాయం

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలం విజయకాలనీలోని నిరుపేద కుటుంబానికి బీరగోపాల్ కుమార్తె భువనేశ్వరి హైద్రాబాద్‌లోని బ్రిలియంట్ గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో బీ.టెక్ ఈసీఈ 3వ సంవత్సరం చదువుతుండడంతో లాప్‌టాప్ అవసరంతో ఆర్థిక సహాయం కోసం మీ కోసం మేమున్నాం టీంను ఆశ్రయించారు. దీంతో టీం సభ్యులు, పలువురు దాతల సహకారంతో రూ.30వేలను బుధవారం రైతు క్లబ్ ఛైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బీర గోపాల్, విద్యార్థిని భువనేశ్వరి హర్షం వ్యక్తం చేస్తూ, మీ కోసం మేమున్నాం టీంకు రుణపడం ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, దొడ్డి సూరిబాబు, బీ.వీ.ప్రతాప్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీబీ జట్టు విజయం పట్ల వృద్ధులకు అన్నదానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



బీసీసీఐసీ నిర్వహించే క్రికెట్ లీగ్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు ఘనవిజయం సాధించడంతో బుధవారం దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తదంతెనం గ్రామంలోని విరాట్ కోహ్లీ ఫ్యాన్‌లు ఘనంగా సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎటపాక గ్రామంలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు అండ్ కోహ్లీ ఫ్యాన్స్ మోతుర్కారు శ్రీకాంత్, అల్లాడి వంశీ, తడికల వినోద్, కొత్త నరసింహారావు, చిదరగడ్డ ఆకాష్, కొత్త సంజయ్ భార్గవ్, మోతుకూరి వేణు, మరెళ్ల సాయికిరణ్, రాజమళ్ళ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వయోపరిమితి పెంచే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలి

**చర్ల, ప్రభాతవార్త :**



ఉద్యోగుల వయోపరిమితి పెంచే ఆలోచన మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇప్పటికే నిరుద్యోగులు చాలా నష్ట పోయారని, వయోపరిమితి దాటి పోతుందని, ఒక సంవత్సరంలో వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అవుతున్నారంటే వేల మంది నిరుద్యోగులకు నష్టం జరిగుతుందని, అనేకమందికి వయోపరిమితి దాటి పోతుందని, ఈ విధంగా ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వలేక ప్రభుత్వాలు వయోపరిమితి పెంచుకొంటు పోతే నిరుద్యోగుల పరిస్థితి ఏమౌతుందని పేర్కొన్నారు. 62 సంవత్సరాలలో ఉద్యోగి ఏం పని చేయగలరని, అనారోగ్య సమస్యలతో ఎంతవరకు న్యాయం చేయగలరని వాపోయారు.ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకోకుండా ఉద్యోగ సంఘాలు కూడా దీనిని వ్యతిరేకించాలని ఉద్యోగుల వయోపరిమితి పెంచుటకు ప్రభుత్వం ఆలోచన చేయవద్దని కోరారు.

# ఐరన్ మ్యాన్ ఆఫ్ రిలీరితీ - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**- ప్రశంసించిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారులు, కేంద్ర మంత్రి**

**- మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ సిబ్బందికే అభినందనలు: కలెక్టర్**

కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సంచాయి జన భాగిదారి (జెఎస్‌జెబీ) కార్యక్రమంలో విజేత జిల్లాల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెజెంటేషన్‌కు ప్రత్యేకమైన ప్రశంసలు లభించాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతిపాదించిన "వోల్ ఆఫ్ గవర్నమెంట్, వోల్ ఆఫ్ సోసైటీ" భావనను అత్యంత ప్రభావవంతంగా ఆచరణలోకి తీసుకువచ్చిన జిల్లాగా గుర్తింపు పొందింది.జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, జూనియర్ కళాశాలలు, రైతు వేదికలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, వాటర్ ట్యాంక్ ప్రాంతాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, రోడ్ల ఇరువైపులా ఇలా వివిధ ప్రదేశాలలో మొత్తం 29,103 సోక్ పీట్స్ పూర్తి చేయడం జరిగింది. ఇంకా 2,581 సోక్ పీట్స్ నిర్మాణం ప్రగతిలో, ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఫాం పాండ్స్ (నీటి కుంటలు) మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు 1,100 మాస్ మార్కౌట్ చేసి, ఇందులో 399 కుంటలు నిర్మాణంలో ఉన్నాయి. పెద్ద రైతులు కూడా తమ స్వంత ఖర్చుతో ఫాం పాండ్స్ త్రవ్వి మద్దతు తెలియజేశారు. సింగరేణి వారు, ఐటీసీ వారు కూడా కొన్ని వాటర్ రీచార్జ్ స్ట్రక్చర్లు వారి నిధులతో పూర్తి చేశారు. కలెక్టర్ జితేష్ పాటిల్, అన్ని ప్రభుత్వ భవనాల వద్ద కనీసం 1.1.1 మీటర్ల సోక్ పీట్స్ క్రొత్తవి ఏర్పాటుచేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్న సంకల్పంతో అధికారులు స్వయంగా శ్రమదానం చేసి సోక్ పీట్స్ నిర్మించారు. ఈ కృషిని చూసిన ప్రజలు ప్రేరణ పొందుతూ, తమ స్థాయిలో భాగస్వామ్యం



చేశారు. ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం సోక్ పీట్స్‌తో నిండి కనిపిస్తోంది. ఇది ప్రభుత్వ యంత్రాంగం మరియు సమాజం కలిసినపుడు సాధ్యమయ్యే విజయానికి ఓ ప్రతీకగా నిలిచింది. అలస్యంగా ప్రారంభించినా, 29,103 సోక్ పీట్స్ నిర్మించి కేటగిరీ 3లో నిలిచిన జిల్లాకు కేంద్రం నుంచి సీఎస్‌ఆర్ మద్దతు అందించబడుతుందని హామీ ఇవ్వబడింది. భారత ప్రభుత్వ అధికారులు, గౌరవ మంత్రివర్యుల ప్రశంసలు మండల స్థాయి అధికారులు, వారి ఫీల్డ్ సిబ్బందికే చెందుతాయి. వారే ఈ విజయానికి శ్రమించిన నిజమైన శ్రేయోభిలాషులు. సోక్ పీట్స్ ప్రచారాన్ని అర్థంతో స్వీకరించి, అంకితభావంతో అమలు చేసిన వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను" అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.

# భూమి సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

**- రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**- చుంచుపల్లి తహసిల్దార్ పి.కృష్ణ**

ప్రభాతవార్త 4 జూన్ చుంచుపల్లి:




ధరణి లో ఉన్న లోపాలను సవరిస్తూ రైతులకు ప్రజలకు భూ రికార్డులలో పారదర్శకతతో పాటు మార్పులు చేర్పులు సులభతరం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారత చట్టం 2025 ను తీసుకువచ్చింది.భూ సమస్యలు ఉన్నవారు గ్రామపంచాయతీ వారీగా జరుగుచున్న రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన భూ సమస్యలు పరిష్కరించుకోవాలని చుంచుపల్లి తహసిల్దార్ కృష్ణ పిలుపునిచ్చారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు . ఈ రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. భూ రికార్డులలో పేర్ల తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి డిప్యూటీ తాసిల్దార్ వినయశీల, ఆర్ ఐ మంగ్యా, రామ, సీనియర్ అసిస్టెంట్ కళావతి ,కంప్యూటర్ ఆపరేటర్ ,ధరణి ఆపరేటర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ ధర్నా...

**- ధర్నా శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి వనమా**

**- కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**- వనమ ఆధ్వర్యంలో డైరెక్టర్ (పా)కు వినతిపత్రం అందించిన నాయకులు**

కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త:





ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిబిజికే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మిరియాల రాజిరెడ్డి, కాపు కృష్ణ, ఉపాధ్యక్షులు కూసన వీరభద్రయ్య ల సమక్షంలో ధర్నా నిర్వహించడం జరిగింది. టీబీజీకేఎస్ ముసలివారి పోరాటాలలో భాగంగా హెడ్ ఆఫీస్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించి నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు నూతన బుగ్గల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్మికులకు ఎప్పటినుంచో కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. అయితే సింగరేణి సంస్థలో నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయకపోవడం వల్ల సంస్థ ఉనికికే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న నూతన బొగ్గు గనుల వేలంపాటలో యాజమాన్యమే పాల్గొన రాదని డిమాండ్ చేశారు. రామవరం, కొత్తగూడెం, బెల్లంపల్లి, రీజియన్ లోని కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం టీబీజీకేఎస్ అధ్యక్ష, కార్యదర్శులకు మిరియాల రాజిరెడ్డి, కాపు కృష్ణ, ఉపాధ్యక్షులు కోసం వీరభద్రయ్య లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష శిబిరాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు మేకల నాగబాబు, మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, వేముల ప్రసాద్, కరాటే శ్రీనివాస్, ఎండి మజీద్, బొందుగుల శ్రీధర్, ఎండి హుస్సేన్, సంకు బాబన్న అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జయరాజు స్ఫూర్తి, ముందు తరాలకు ఆదర్శం

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**- జయరాజును సన్మానించిన కలెక్టర్**

కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మీరు అందించిన స్ఫూర్తి, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు, సుందర సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి ముందు తరాల వారికి ఆదర్శంగా ఉంటుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ స్ఫూర్తిదాతగా కోటి రూపాయల నగదు బహుమతి అందుకున్న జయరాజును మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా ఆహ్వానించి, తన ఛాంబర్లో ఘనంగా శాలువాతో సత్కరించి, మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకృతి పరిరక్షణ కోసం మీతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. సన్మాన గ్రహీత జయరాజు మాట్లాడుతూ.. దేశం గర్వించే స్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణంలోనూ , రైతులకు మునగ సాగు ఎడల అవగాహన కల్పించడంలోనూ, జిల్లాను ముందు వరుసలో నిలపడం, జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా జయరాజు, ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు రాజేంద్రప్రసాద్, సైదులు, నాగ సీతారాములు, సుగుణ రావు, వెంకట ముత్యం, సురేష్, వరలక్ష్మి, శోభారాణి, సాగర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోడు నరికితే చర్యలు తీసుకుంటాం

రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:



పెనగడప లోని ములుగు గూడెం గ్రామ పంచాయతీలోనూ టూ టౌన్ సి ఏ ప్రతాప్ తన బృందంతో రైడింగ్ నిర్వహించారు ఆ గ్రామం గిరిజనులు అనుమతి లేకుండా పోడు భూములను కొట్టడం జరుగుతుంది ఇది ఆపడానికి వెళ్ళిన బృందంపై గిరిజనులు తిరుగుబాటు చేశారు గిరిజనులకి సీఐ ప్రతాప్ గారు, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిషోర్ పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా జి.మల్లికార్జున్ రావు...

రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ నందు ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ సర్వీస్ పూర్తిచేసుకుని రిటైర్డ్ అయినందున సివిల్ డిపార్ట్మెంట్ నందు ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శిగా జి.మల్లికార్జున్ రావు ను రుద్రంపూర్ ఇంచార్జ్ ఎన్.విజయకుమార్ రామవరం ఇన్చార్జిగా భాను కమల్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది, సివిల్ ఫిట్ కార్యదర్శిగా నియమితులైన మల్లికార్జున్రావు ను రుద్రంపూర్, రామవరం ఇన్చార్జీలను అలాగే అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీని సివిల్ డీజీఎం రామకృష్ణ కు పరిచయం చేయడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ సివిల్ డిపార్ట్మెంట్లోనీ ఉద్యోగులకు కావలసిన సహాయ సహకారాలు అందించాలని అలాగే ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం సివిల్ ఫిట్ కార్యదర్శి, రామవరం రుద్రంపూర్ ఇన్చార్జులు మరియు అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మాట్లాడుతూ ఐఎన్టీయూసీ అధినాయక త్వానికి మరియు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ఐఎన్టియుసి నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బుటిక డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు,చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కె గౌస్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపి కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, కె.నటరాజ్, శనగరపు కుమార్, సి.హెచ్.సంఘరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్, ఎం.కొమురయ్య, సీతారామరాజు, రవి నాయక్, విజయ్, ఐఎన్టియుసి నాయకులు లెనిన్ బాబు, రంగినేని వెంకటేశ్వర్లు, అమర్ లాల్, శ్రీపాల్ రెడ్డి, సదానందం, దశరథం, ఇల్లందుల శ్రీనివాస్, టి.వెంకటేశ్వర్లు, కొమురయ్య, పరంజ్యోతి, సొప్పరి శివ, ఏడుకొండలు, శివరాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావు సాగర్ ప్రాజెక్టు మహర్దశ

**- అలుగు పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే**

చంద్రుగొండ ప్రభాతవార్త:



వెంగళరావు సాగర్ ప్రాజెక్టు అలుగు పునర్నిర్మాణానికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు అలుగు పూర్తిగా కొట్టుకుపోవడంతో ప్రాజెక్టు కింద ఉన్న నాలుగు గ్రామాలకు చెందిన 2500 ఎకరాల్లో పంట సాగు చేయడం ప్రశ్నార్థకంగా మారింది. దీనికి తోడు వర్షపాతం కూడా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోవడంతో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలుమార్లు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టుకు అవసరమైన నిధులను మంజూరు చేయించి నేడు పనులను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమయంలో గ్రామస్తులు తనను బ్రహ్మరథం పట్టి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారన్నారు. వారు కేవలం వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం చేపడితే చాలు అని నన్ను కోరారు. దీంతో పలుమార్లు అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి అంచనా వ్యయం వేయించడం జరిగిందన్నారు. అదే సమయంలో అసెంబ్లీలో మొదటిసారి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు ముందుగా నేను వెంగళరావు ప్రాజెక్టు అలుగు గురించి మాట్లాడడం జరిగిందన్నారు. ఇక్కడ గిరిజన, గిరిజనేతరుల రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వెంటనే స్పందించి అలుగు పునఃనిర్మాణానికి రూ 33 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో ప్రాజెక్టు అలుగుతోపాటు, కట్ట మరమ్మత్తులు, కుడి, ఎడమ, కాలవలల మరమ్మత్తులు చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలుగు నిర్మాణం త్వరితగతిన వేగంతో పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ కే సురేష్ కుమార్, డి ఈ కృష్ణ శంకర్రావు, ఏ ఈ జి నరసింహారావు, తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫజల్ బక్షి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణా, ఎస్డి రసూల్, సారేపల్లి శేఖర్, కీసరి భద్రయ్య, చిన్నంశెట్టి మహేష్, ఇమ్రాన్, వసీం, బుంగ శ్రీను, ఎస్.కె అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 12 లోపు పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తవ్వాలి

**- లేనిపక్షంలో కాంట్రాక్టర్ రద్దు చేయండి**

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త :



జూన్ 12వ తేదీ లోపు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మత్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో అలుగు పున నిర్మాణ కార్యక్రమానికి వచ్చిన జారే ఆదినారాయణ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతోలో చర్చించారు ఈనెల 12వ తేదీన సీతాయిగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభిస్తామని. ఈ లోపు మిగిలిపోయిన పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డిఈ సైదుల్ రెడ్డి ని ఆదేశించారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు పనులు ఎందుకు పూర్తి కాలేదని అధికారులపై ఆగ్రహించారు. సదర్ కాంట్రాక్టర్ పనులు చేయకపోతే అతని కాంట్రాక్టర్ రద్దు చేసి వేరే వారికి ఇచ్చి పనులు చేయించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా విద్యా, వైద్యం, గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని ఎక్కడైనా చిన్న తప్పిదం దొర్లిన ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో టాయిలెట్లు, మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్, లైట్లు ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ మట్టితో చదును చేయించాలన్నారు. ఈ పనులన్నీ ఈ నెల 12వ తేదీలో పూర్తి కావాలని ఆదేశించారు. లేకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో పాల్గొని భూభారతి వల్ల కలిగే లాభాలను రైతులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ములకలపల్లి జూన్ 4 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలంగా పేద, మధ్యతరగతి ప్రజలు ఎదురుచూస్తున్న తమ సొంతింటి కలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వంలో జగన్నాధపురం పంచాయతీలో 51 ఇళ్లు మంజూరయ్యాయని, మిగిలిన కుటుంబాలకు కూడా దశలవారీగా ఇళ్లు మంజూరవుతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం విధించిన నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి గందరగోళం చెందవద్దని, అపోహలు పెట్టుకోవద్దని ఆయన కోరారు. బిల్లుల చెల్లింపు దశలవారీగా ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలుమార్లు గుర్తు చేశారని సురభి రాజేష్ పేర్కొన్నారు. పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం లబ్ధిదారుల వివరాలను సేకరించి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూన్4 ప్రభాతవార్త:




అపరిష్కృతంగా వున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి దరఖాస్తులు చేపట్టడం జరుగుతున్నది. అందులో భాగంగా పాల్వంచ పట్టణం పరిధిలోని పాత పాల్వంచలో గ్రామ సదస్సు జరిపారు. సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి పేరుతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న విషయాన్నీ గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ని ప్రవేశపెట్టిందని, భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, కందుకూరి రాము, మాలోత్ కోటినాయక్, ఎస్‌కే.కరీం, మాదిరాజు మధు, ఎస్‌కే.ఖాజామియ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శిగా దొండపాటి

## - భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



**బోనకల్, ప్రభాతవార్త :**

తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కమిటీ కార్యదర్శిగా బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన దొండపాటి నాగేశ్వరరావు, తూటికుంట్ల గ్రామానికి చెందిన పాపినేని రామనరసయ్య అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మడిపల్లి గోపాలరావు, దివ్వెల వీరయ్య, సహాయ కార్యదర్శిగా గుద్దూరి ఉమ, మరో 18 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, గొర్రెల మేకల పెంపకం సార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు మడిపల్లి గోపాలరావు మాట్లాడారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం నాయకులు కిలారు సురేష్, మంద సైదులు, దివ్వెల వీరయ్య, రాచబంటి రాము, శీలం నరసింహారావు, బట్టు పురుషోత్తం, పడకంటి మురళి, కోలేటి ఉపేందర్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కిరణ్ బాబు, తుళ్లూరు రమేష్, కొమ్మినేని నాగేశ్వరరావు, మందడపు ఉపేందర్, కే భాస్కరరావు, పుచ్చకాయల కిరణ్, గొల్లపూడి కోటేశ్వరరావు, ఎన్నబోయిన శ్రీను, దొండపాటి సత్యనారాయణ, కొంగర వెంకటనారాయణ, చేడే వెంకటేశ్వరరావు, గుగులోతు పంతు తదితరులు పాల్గొన్నారు. భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన రైతులు:తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ సదస్సు సందర్భంగా రైతులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మధిర డివిజన్ పరిధిలోని ఎర్రుపాలెం మధిర చింతకాని బోనకల్ ముదిగొండ మండలాల నుంచి సుమారు 200 మంది రైతులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి రావినూతల లోనే రైతు సదస్సు వేదిక వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ చట్టం తీసుకురావాలని నినాదాలు చేశారు. ఈ ర్యాలీ ఒక ప్రధాని ఆకర్షణగా నిలిచింది.



# చిన్నబీరవల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటను ప్రారంభించిన మల్లు నందిని విక్రమాక

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని చిన్నబీరవెల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు తెలగపల్లి వీరయ్య నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధం సక్రమంగా లేనప్పుడు మినరల్ వాటర్ ప్లాంట్ చాలా ఉపయోగపడుతుందని సమస్త రోగాలకు కారణం వాటర్ ప్రధాన కారణమని అలాంటి అవకాశాన్ని తెలగపల్లి వీరయ్య గ్రామ ప్రజలకు అందించటం శుభ పరిణామం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు, మధిర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ,మారుపల్లి ప్రేమ్ కుమార్, సేవాదళ్ మండల అధ్యక్షుడు సింతేటి సురేష్, హేమూన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బడే,గ్రామ శాఖ అధ్యక్షులు గత్తం బాలరాజు, కార్యదర్శి



బూసి శివాజీ, గౌరవాధ్యక్షులు చంద్ర వెంకటరావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఖమ్మంపాటి యోహాన్, సభ్యులు సోమ శాంతయ్య, లింగాల అంజి, దిరిపురపు సత్యనారాయణ, మాసిపోయిన సైదులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు గతం పున్నారావు, గుజ్జు సురేష్, తోటమాల రవి, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు కొల్లి ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయాం

## - బాలరాజు సంతాప సభలో మల్లు నందిని

**మధిర జూన్ 4 ప్రభాతవార్త :**

రాజకీయాలకతీతంగా గ్రామంలోని ప్రజల సమస్యల కోసం అంకితభావంతో పనిచేసే తాను అండగా ఉన్నానని భరోసాను కల్పించిన బాలరాజు అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని భావోద్వేగంతో అన్నారు. ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆత్మీయ కూడిక కార్యక్రమానికి హాజరైన ఆమె బాలరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీకి నమ్మిన నాయకునిగా నిత్యం సమస్యలపై స్పందించే వ్యక్తిగా ప్రత్యేకించి తమ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉన్న బాలరాజు తమ మధ్య లేకుండా పోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కార్యక్రమాలకు హాజరయ్యే సందర్భంగా తనతో ఉండి కుటుంబాలను ఓదార్చే క్రమంలో నివాళులర్పించేందుకు తనకు పూలు అందించి నా కుటుంబాలకు నాచే భరోసా కల్పించిన బాలరాజు చిత్రపటానికి పూలు వేయాల్సి వస్తుందని



తాను అనుకోలేదని భావోద్వేగంతో ఆవేదన వ్యక్తం చేశారు. నిబద్ధత కలిగిన నాయకునిగా బాలరాజుకు మధిర నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజల్లో గుర్తింపు ఉన్నదని తెలిపిన ఆమె ఆయనలో లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. బాలరాజు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబాన్ని నందిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డా.వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సూరంశెట్టి కిషోర్, నిడమానూరు వంశీ, పాటిబండ్ల సత్యంబాబు, తూమాటి నవీన్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు




# బహుళ జాతి సంస్థల చేతిలోనే విత్తనాల తయారీ

## - పోతినేని సుదర్శన్ రావు

**బోనకల్, ప్రభాతవార్త:**



సీతారామ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని, పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో బుధవారం జరిగిన మధిర డివిజన్ రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ... విత్తనాల తయారీ బహుళ జాతి సంస్థల చేతుల్లోకి వెళ్లిందని, దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, దేశ సంపదను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. అధికారం కోసం పాలకులు రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసు అమలు తోనే రైతుకు లాభం అన్నారు. 450 గ్రాముల పత్తి విత్తనాల ప్యాకెట్ కు రూ. 70 పెంచి, 100 కేజీల ధాన్యానికి 69 రూపాయలు మాత్రమే పెంచి రైతుకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పాలకుల పై మండిపడ్డారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ సీతారామ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయడం లేదో జిల్లా రైతాంగానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సదస్సు లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగసాయి దివ్య మందిరం వార్షికోత్సవం..

**రుద్రంపూర్, జూన్ 4 ప్రభాతవార్త:**

మండలంలోని గౌతమ్ పూర్ లో గల మన నాగసాయి దివ్య మందిరంలో 11వ వార్షికోత్వంసందర్భంగా గురువారం ఉదయం 9,00గంటలకు ప్రత్యేక మైన హోమం జరుగుతుంది. భక్తులు భక్తా మతాలు అందరు ఈ హోమం లో ప్రతి ఒకరు పాల్గొనగలరు. గురువారం 51కళాశాల తో ప్రత్యేక మైన అభిషేకం జరుగుతుంది. తరువాత అన్న దాన కార్యక్రమం జరుగుతుంది కావున భక్తులు అందరు పాల్గొని బాబా గారి కృప పొందగలరూ ఆలయ కమిటీ వారు కోరారు.

# ఈనెల 8న జూనియర్ కాలేజ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

## - అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహణలో పూర్వ విద్యార్థులు

**మధిర జూన్ 4 ప్రభాతవార్త :**

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని పూర్వ విద్యార్థులతో ఏర్పాటైన నిర్వహణ కమిటీ వెల్లడించింది. బుధవారం ఈ మేరకు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ, మధిర జూనియర్ కాలేజీ 1970 లో ప్రారంభమైందని ఏడాది వరకు 55 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. నాటి నుండి ఈ విద్యా సంవత్సరం 2025 వరకు కళాశాలలో చదువుకున్న 11496 విద్యార్థులు కళాశాలలో చదువుకొని వివిధ విభాగాల్లో ఉన్నత స్థాయిలోకి ఎదిగి దేశం నలుమూలలనే కాకుండా ప్రపంచ దేశాల్లో స్థిరపడ్డారని తెలిపారు. మధిర పేరు ప్రతిష్టల్ని తీర్చిదిద్దుతూ ఈ 2025 సంవత్సరములో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించాలన్న పూర్వ విద్యార్థుల తలంపుతో ఏర్పాట్లను చేపట్టినట్లు తెలిపారు. నిర్వహణకు సంబంధించి తొలి నుండి కళాశాలలో చదువుకున్న వారందరికీ సమాచారాన్ని చేరవేర్చి కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ఆహ్వానించడం జరిగిందని వెల్లడించారు. అలాగే ఉత్సవాలకు వస్తున్న సందర్భంగా వారందరికీ స్వాగతం పలుకుతూ మధిర పట్టణ ,జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థులు స్వాగతం పలకటానికి కమిటీలు వారీగా ఏర్పడి సన్నాహాలు ముమ్మురంగా కొన సాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతానికి



చెందిన ప్రజాప్రతినిధులతో పాటు ముఖ్య ప్రముఖులను కళాశాలలో చదువుకున్న వారిని ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. సుమారు 4 వేల మంది ఈ వేడుకలకు వస్తారన్న అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే కళాశాల ప్రాంగణం ను సుందరంగా తీర్చిదిద్దేందుకు గాను అందుబాటులో ఉన్న ప్రతి ఒక పూర్వ విద్యార్థి తమ వంతు తోడ్పడుతూ కృషి చేస్తున్నారని తెలిపారు. పూర్వ విద్యార్థుల బాధ్యులుగా బాధ్యతతో నిర్వహిస్తున్న ఈ వేడుకకు కళాశాలలో చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ బాధ్యతలు మిర్యాల రమణ గుప్తా బెజవాడ రవిబాబు శీలం వెంకటరెడ్డి విప్లవ కుమార్ రంగిశెట్టి కోటేశ్వరరావు, శంకర్రావు, కరివేదవెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, రహీం మల్లాది వాసు, భోజడ్ల అప్పారావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు..

**-రూ.9 కోట్ల 63 లక్షలతో చేగొమ్మలో అభివృద్ధి పనులు**
**-జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీల న**
**-పలు రోడ్డు నిర్మాణ పనులకు,పాఠశాల అదనపు గదుల నిర్మాణాలకు శంకుస్థాపనలు**
**-కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి**

కూసుమంచి, జూన్ 4 (ప్రభాతవార్త) : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో బుధవారం పర్యటించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు ఒక కోటి 6 లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గట్టుసింగారం గ్రామంలో రూ. 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణా నికి, గైగోళ్లపల్లి గ్రామంలో గైగోళ్లపల్లి నుండి బచ్చోడు వరకు రూ.4 కోట్ల 20 లక్షల తో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రూ.13లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో రూ. 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ.6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు.





# కోటగట్టుపై వెలసిన స్వయంభు కోట మైసమ్మ ఆలయం

**ఇటీవల మహిళలు ప్రత్యేక పూజలు**
**200 సంవత్సరాల క్రితం రాజుల కోట**
**ఆలయాన్ని సందర్శించిన ట్రస్ట్ చైర్మన్**
**ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ప్రణాళికలు**
**పరస ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు**

కారేపల్లి జూన్ 4(ప్రభాతవార్త) : సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటగట్టు గుట్టపై రెండు వందల సంవత్సరాల క్రితం రాజులు పాలించిన కోట ప్రాంతంలో పురాతన కోట మైసమ్మ అమ్మవారి ఆలయం లో స్వయం భూమాతగా వెలిశారు. ఆనాడు రజాకార్ల ఉద్యమంలో వారి నుండి రక్షించుకునేందుకు వీలుగా ఈ ప్రాంతంలోని ప్రజలు చుట్టూ రాళ్లతో ఏర్పాటుచేసిన ప్రహరీ గోడలో తల దాచుకునేవారని భావిస్తున్నారు. ఈ ప్రహరీ గోడ ప్రాంతంలోని స్వయం భూమాత కోట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించేవారు ఈ పురాతన ఆలయానికి ఇల్లందు ఉసిరికాయలపల్లి ప్రాంతాల్లో గల మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని సందర్శించుకుని ఇటీవల కాలంలో పూజలు నిర్వహిస్తున్నారు ఇది ఇలా ఉంటే కొన్ని సంవత్సరాల క్రితం అమ్మవారి ప్రతిమను ప్రస్తుతం ఉన్న ఆలయం వద్ద ప్రతిష్టించి కోట మైసమ్మకు ప్రత్యేక పూజ లు నిర్వహిస్తున్నారు ఈ ప్రాంతంలో అశేష ప్రజాదరణ కలిగిన కోట మైసమ్మ వారి ఆలయానికి లక్షలాదిమంది దసరా సమయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొనడం ఆనవాయితీగా వస్తుంది ఇల్లందు ప్రాంతానికి చెందిన మహిళలు గ్రామస్తులు ఈ పురాతన ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఆనాడు నడిచి వెళ్లేందుకు వీలుగా రాళ్లతో ఏర్పాటుచేసిన పాత దారి శిథిలావస్థకు చేరుకున్నది. ఆలయ పరిసరాలలో పురాతన బావి కలదుఈ ఆలయ విశేషాలను తెలుసుకొని క్రమంలో పరస ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ పట్టాబి. రామారావు కాలిబాటన రెండు రోజుల క్రితం పర్యటించారు. ప్రధానంగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పూర్వ వైభవం తీసుకొచ్చే క్రమంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆనాటి రోజుల్లో పురాతన ఆలయం వద్ద ఉన్న సొరంగ మార్గాన్ని ఆలయ చుట్టూ ఉన్న ప్రహరీ గోడను పునర్నిర్మాణించే క్రమంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆనాటి కోటలో ఉన్న రహదారి ఆనమాలు ఉన్నాయన్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే క్రమంలో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో అంగరంగ వైభవంగా అమ్మవారి పురాతన దేవాలయం రూపుదిద్దుకొని ఉన్నదని వివరించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే పరిసరాలు ఉన్నందున ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.







# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి అయ్యేనా?

బూర్గంపహాడ్, జూన్ 5 ,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇళ్లు మోడల్ హౌస్ నిర్మాణం ఎప్పటికీ పూర్తయ్యేను అంటూ మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. సోంపల్లి గ్రామానికి పైలెట్ ప్రాజెక్ట్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఇందిరమ్మ గృహాలను నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే అసలు ఇంటి నిర్మాణం ఏవిధంగా ఉంటుందో చూపించేందుకు వీలుగా ప్రభుత్వం మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనా ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వం నిర్దేశించిన కొలతలలోనే ఇల్లు నిర్మాణం చేపట్టాలని చేపట్టే ఇల్లు నిర్మాణం ఈ విధంగా ఉంటుంది అని చూపే మోడల్ ఇల్లు నిర్మాణం మాత్రం నెలలు కావస్తున్న పూర్తి కావడం లేదని, ఇందిరమ్మ ఇంటి నమూనా చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నప్పటికీ పనులు త్వరితగతిన పూర్తి కావడం లేదని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పనులను త్వరిగతిన పూర్తి చేసి, ఇందిరమ్మ ఇంటి నమూనా చూపించేందుకు అధికారులు ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారు.

**పూర్తి చేస్తాం.... హౌసింగ్ ఏఈ సత్యనారాయణ**

మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనాను మరో రెండు వారాలలో పూర్తి చేస్తామని హౌసింగ్ ఏఈ సత్యనారాయణ ప్రజాపక్షంకు తెలిపారు. గతంలో ఏడు మండలాలకు ఒకే ఏఈగా విధులను నిర్వహించడంతో అలసత్యం అవుతుందని, ఇప్పుడు నూతనంగా ఏఈలు రావడంతో పనులపై పూర్తి స్థాయి దృష్టి సారించడం జరుగుతుందన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, జూన్ 4 ప్రభాతవార్త:



బుధవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరెంట్లు ఎండి. ముజాహిద్, రంగ ప్రసాద్,పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన సమ్మర్ టేబుల్ టెన్నిస్ శిక్షణ



**ఖమ్మం విద్యా విభాగం జూన్4, ప్రభాత వార్త:** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో గత 40 రోజులుగా జరుగుతున్న సమ్మర్ శిక్షణ కేంద్రం లో టేబుల్ టెన్నిస్ శిక్షణ విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమ్మర్ క్యాంప్ నిర్వహించిన చిన్నారులకు పోటీ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి నేతృత్వంలో చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులందరూ సమ్మర్ వరకే నిమిత్తం కాకుండా నిత్య క్రీడా సాధన చేసి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అతిథులుగా కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి విరించి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కిరణ్ , మీనాక్షి హాస్పిటల్స్ అధినేత కె దివ్యశ్రీ, బండి చరణ్, నీరజ, రంగా, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు లు అనేం రాజేష్, మజాహార్, సాయి శివ, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్ విజేతలను అభినందించారు. విజేతలకు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి కోచ్ సాంబ మూర్తి విజేతలను తల్లిదండ్రులను అభినందించారు.




# రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, జూన్ 4, ప్రభాత వార్త:** రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈపాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు. స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# నల్లగట్లకు శ్రద్ధాంజలి

## నివాళులు అర్పించిన శెట్టి రంగారావు



**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 4 ప్రభాతవార్త.** ఖమ్మం నగరం మామిళ్లగూడెంకు చెందిన నల్లగట్ల సీతారామయ్య చిన్న కుమారుడు ఎన్ వి కె ప్రసాద్ గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసంకు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు వెళ్లి ఆయన వార్త దేహానికి పూలమాలేసి నివాళులర్పించారు ముదిగొండ మండలం చిరుమర్రి జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ నందు హెడ్ మాస్టారుగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు సానుభూతి వ్యక్తం చేసిన వారిలో వారిలో రాక్ శ్యామ్, కొత్తా సురేందర్ రెడ్డి, సురేష్ టీచర్ మరియు రాయపాటి భద్రం తదితరులు ఉన్నారు.

# ఈ నెల 10వ తేదీన వెదురుబొంగుల వేలంపాట

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



**భద్రాచలం, ప్రభాతవార్త :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలంకు చెందిన హెచ్ఎన్టీసీ నర్సరీ గరిమెళ్ళ పాడు, ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ, చుంచుపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు గల వెదురు బొంగులు (సుమారు 98 పొదలు) మరియు పాత ఇనుప తుక్కు (సుమారు 500 కేజీలు) వేలం వేయుటకు నిర్ధారించడమైనదని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉత్సాహవంతులు ఎవరైనా ధారావతు సొమ్ము 3000 రూపాయలు చెల్లించి ఈనెల 10వ తేదీన ఉదయం 10:30 గంటలకు హెచ్ఎన్టీసీ నర్సరీ గరిమెళ్ళపాడు నందు వేలం పాటలో పాల్గొనవలెనని ఆయన కోరుచూ, వేలం రద్దు చేయుటకు లేదా తిరిగి ప్రారంభం చేయుట పూర్తి అధికారం ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలంకలదని ఆయన సూచించారు.

# యస్.బి.ఐ.టి. లో కృత్రిమ మేధస్సు

**ఖమ్మం విద్యా విభాగం జూన్4, ప్రభాత వార్త:** కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని మార్చగలదని యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా ఎ. దామోధర్ రెడ్డి తెలిపారు. బుధవారం యస్.బి.ఐ.టి కళాశాలలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ దామోధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యమ్ఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ ఎడ్ల దామోధర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టును పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎ. డామోధర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ స్ఫూర్తి, అశ్విని, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రైన్ ఆక్సిడెంట్ కు గురైన ఫోటోగ్రాఫర్‌కు ఆర్థిక సహాయం

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 4 ప్రభాతవా ర్త** ఖమ్మం టౌన్ అసోసియేషన్ సభ్యుడైన పోలోజు వేణుగోపాల్ అను వ్యక్తి ఇటీవలే ట్రైన్ దిగుతుండగా ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయం జరిగింది. కాగా పూర్తిగా పాదం తీసివేయడం జరిగింది. అయితే ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకట్ ఖమ్మం టౌన్ అసోసియేషన్ అధ్యక్షులు కమఠం రఘు ఆధ్వర్యంలో వారి అసోసియేషన్ మిత్రులు కలిసి రూ 17000 తక్షణ సహాయంగా అందిచడం జరిగింది. వారి కుటుంబ పరిస్థితి చూసి ఇంకా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు వారు పేర్కొన్నారు.



# కానిస్టేబుల్ ప్రసాద్‌కు ఘనసత్కారం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచ లం పోలీ సు కానిస్టేబుల్ ప్రసాద్‌ను బీసీ ఐక్య వేదిక భద్రా చలం అధ్యక్షుడు బొలి శెట్టి రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ఆ సంఘ సమావేశం స్థానిక కాంట్రాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణంలో జరిగింది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగిన ఏడవ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌తో జావెలిన్ త్రో విభాగంలో బంగారు పతకాన్ని సాధించి ఇంటర్నేషనల్ దుబాయ్‌కు ఎంపికైన పోలీసు కానిస్టేబుల్ కేశ బోయిన ప్రసాద్‌ను సన్మానించారు. భద్రాచలం డివిజన్ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ.. ప్రసాద్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని విజయం సాధించి మన జిల్లా, రాష్ట్రానికి, భద్రాచల పట్టణానికి పేరు ప్రతిష్టలు తీసుకొని వస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బండారు నాగేశ్వరరావు, ట్రెజరర్ శాంతారావు, సహాయ కార్యదర్శులు మల్లు యాదవ్, గౌరవ అధ్యక్షులు తాళ్ల రవి, ఇండస్ట్రీలు ఏరియా చైర్మన్ దుర్గారావు, ఉపాధ్యక్షులు అను గోజు నరసింహ చారి, బండారు వెంకటరమణ, గౌరవ సభ్యులు గంగాధర్ రావు, సుబ్రహ్మణ్యం, ఆలేటి నాగేశ్వర చారి, రామూర్తి, పూజారి ప్రవీణ్, వీర్రాజు, తదితర గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల కుట్టుమిషన్‌ల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఐటిడిఏ పీవో



**భద్రాచలం, ప్రభాతవార్త :** తాను స్వతహాగా కుట్టు శిక్షణలో నేర్చుకున్నది పదిమందికి తెలియజేసి వారు కూడా కుట్టు శిక్షణ తీసుకొని తాను జీవనోపాధి పెంపొందించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించినట్లు అవుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో గిరిజన మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మహిళలు కుట్టు శిక్షణ నేర్చుకున్న తర్వాత జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎటువంటి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ నెలరోజులపాటు శిక్షకులు అందిస్తున్న కుట్టు శిక్షణను శ్రద్ధతో మెలకువలు తెలుసుకొని వివిధ రకాల డిజైన్లను ఏ విధంగా రూపొందించాలో అడిగి తెలుసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకున్న తర్వాత ఒకరి మీద ఆధారపడకుండా సొంతంగా మీ గ్రామంలో కుట్టు మిషన్ షాపులు పెట్టుకోవాలని అన్నారు. మీ గ్రామంలోని చుట్టుపక్కల హ్యాబిటేషన్లో అందరితో పరిచయాలు ఏర్పరచుకొని ఎటువంటి రకాలు బట్టలు కుట్టించుకోవాలన్న మీ వద్దకే జనాలు వచ్చేలా చూడాలని అన్నారు. శిక్షకులు బ్లౌజ్, స్కర్ట్ ,యూనిఫామ్, పంజాబీ డ్రెస్, షర్ట్ ,నిక్కర్, ఫ్రాగ్ చుడీదారులు కుట్టడంలో బాగా పరిణితి చెందాలని, రాబోయే రోజుల్లో ఎంబ్రాయిడరింగ్ కూడ శిక్షణ అందిస్తామని, ప్రస్తుతం శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు జారీ చేస్తామని, అవసరం ఉన్న మహిళలకు బ్యాంకు వారిని సంప్రదించి ముద్ర లోన్ ద్వారా తక్కువ వడ్డీతో కుట్టు మిషన్లు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడియం హరికృష్ణ, కుట్టు శిక్షణా శిక్షకురాలు వైదేహి మరియు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 ః

ప్రతిఒక్క రైతు రాష్ట్రప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేదిక నందు డబ్ల్యూజీఎల్-44 రకం వరి విత్తనాలు, ఎంజీజీ-295 రకం పెసర విత్తనాలను రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన విత్తనాలతో పంటలు పండించి మంచి దిగుబడి సాధించాలన్నారు. వచ్చేసీజన్ కోసం విత్తనాలను రైతులే తయారుచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాహుల్‌రెడ్డి, ఏఈవో కొమరం లక్ష్మణరావు, డీటీ రామారావు, ఆర్ఐ గోపి,



మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, తరుణ్‌రెడ్డి, రైతులు కొమరం వెంకటమ్మ, తెల్లం రమణ, నాదెండ్ల సతీష్, కలబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి

**- భూభారతితో రైతులకు మేలు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 ః

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుపరుస్తుందని, గత ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరుతో ఎన్నో అవకతవకలు చేసిందని, ఎంతోమంది రైతులు నష్టపోయారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. కొత్తగా వచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులందరికీ అర్థమయ్యే రీతిలో భూముల వివరాలు దరఖాస్తు రూపంలో గ్రామ రెవెన్యూశాఖ అధికారులకు



అందజేసి భూముల వివరాలు రికార్డుల్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిగ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. సదస్సులకు హాజరుకాలేని రైతులు నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ కె.రామారావు, ఆర్ఐ డి.జగోపి, ఆపరేటర్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..**

**- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు**

**- ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం మంత్రివర్యులు టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్దిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు, చెంచులకు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు...జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, నాణ్యమైన ఇళ్ల నిర్మాణంపై జిల్లా స్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అవసరమైన శిక్షణ అందించామని, పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందస్తుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటి వరకు 50 ఇండ్లు పూర్తి చేశామని, 500 ఇండ్లు వివిధ దశలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం పురోగతి ఆధారంగా లబ్దిదారుల ఖాతాలో డబ్బులు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 17 వేల పైగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజాధనం భారీగా ప్రభుత్వం వినియోగిస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో సద్వినియోగం జరిగేలా చూస్తున్నామని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండ్లు మంజూరు చేయడం లేదని అన్నారు. పేదలకు ఇండ్లు మంజూరు చేస్తే వారి జీవితంలో మంచి మార్పు వస్తుందని, అటువంటి అవకాశం మంత్రి వర్యులు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# తహశీల్దార్ నరేష్‌ను కలిసిన మాలమహానాడు నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 ః



మణుగూరు తహశీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అద్దంకి నరేష్‌ను బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల మాలమహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, ఉపాధ్యక్షులు వేర్పుల సురేష్, వేర్పుల శంకర్, బూర్గుల సంజీవరావు, మధు, ఉల్లోజు బాబీ, సింగరేణి మాల ఉద్యోగుల సంఘం నాయకులు బూర్గుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా సర్వే



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజనగ్రామం విప్పల గుంపులో మలేరియా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగ్రామంలో జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించి మందులు అందజేశారు. అనంతరం మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షలో టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 ః



సింగరేణి కార్మిక కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని కోరుతూ కొత్తగూడెం కార్పోరేట్ ఆఫీసు ఎదుట టీబీజీకేఎస్ కేంద్ర నాయకత్వం చేపట్టిన నిరాహారదీక్షలో బుధవారం మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ దీక్షలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, సేవా, రామాచారి, మురళీకృష్ణ, పద్దం శ్రీనివాస్‌తో పాటు పెద్దఎత్తున మణుగూరు ఏరియా బ్రాంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

# భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రి బిస్కెట్ కేంద్రాన్ని సందర్శించిన ఐటిడిఏ పీవో





భద్రాచలం, ప్రభాతవార్త :

యంఎస్ఎంఈ యూనిట్ ద్వారా గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు నాణ్యతగా ఉండి అన్ని పదార్థాలు సమపాళ్లల్లో వేసి కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని పిఈటిసి కాంప్లెక్స్ లో భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రి బిస్కెట్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మహిళలు తయారు చేస్తున్న న్యూట్రి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం మరియు గిరిజన మ్యూజియం ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మిల్లెట్ బిస్కెట్ల షాపులు ఏర్పాటు చేసినందున ఎక్కువ శాతం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు అలాగే పిఈటిసి కాంప్లెక్స్ లోనే స్టేట్ బ్యాంకు ఉన్నందున బ్యాంకుకు వచ్చే జనాలు మ్యూజియం కూడా దగ్గరగా ఉన్నందున మ్యూజియం చూడడానికి వచ్చే సందర్శకులు తప్పనిసరిగా మిల్లెట్ బిస్కెట్లను కొనుగోలు చేస్తారని, అందుకు క్వాలిటీ తగ్గకుండా అన్ని పదార్థాలు సమపాళ్లల్లో వేసి తయారుచేసి అధిక ధరలకు అమ్మకుండా సరసమైన ధరలకు మాత్రమే జనాలకు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్ లే కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా నాణ్యతగా చేసి జనాలకు అందించి తిరిగి మరల జనాలు కొనుగోలు చేసేలా వారికి అవగాహన కల్పించాలని మహిళలకు సూచించారు. అనంతరం వారు తయారు చేసిన మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏపీఎంవో రమేష్, జేడీఎం హరిక్రిష్ణ, ఎంఎస్ఎంఈ యూనిట్ మహిళలు లలిత నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ చర్ల మండల 20వ మహాసభను జయప్రదం చేయండి

చర్ల, ప్రభాతవార్త :

చర్లలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం సమీపంలో మండల కౌన్సిల్ సమావేశం నూప తిరుపతి రావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ... ఈ నెల 10వ తేదీన మంగళవారం సిపిఐ 20వ మండల మహాసభను జయప్రదం చేయాలని ఇది మనందరి బాధ్యత అని అన్నారు. సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనేక పోరాటాలు నిర్వహించి ఆ పోరాట ఫలితాలను పేద ప్రజలకు దక్కించిన చరిత్ర కలిగిన పార్టీ అని అన్నారు. చర్ల మండల ప్రాంతంలో అనేక గ్రామాల్లో సిపిఐ పార్టీ పోరాట ఫలితంగా పేదలకు ఇండ్ల స్థలాలు, పోడు భూములు దక్కాయని, వాటిని సాగు చేస్తూ తద్వారా వాటి ఫలాలు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో పోడు వివాదాలు కొనసాగుతున్నాయని, వాటి పట్టాల కోసం పోరాటాలు నిర్వహించాలని, సాగునీటి చెక్ డ్యాములు రోడ్లు, వలస ఆదివాసుల కుల సర్టిఫికెట్లు పోడు పట్టాలు ఇంకా అనేక మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని, పై సమస్యల పరిష్కారం కోసం మహాసభలో చర్చించేందుకే ఈనెల 10న మండల మహాసభ జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్యా, పాలంచ రామారావు, చల్ల లక్ష్మీనారాయణ, ఉప్పులూరి నాగరాజు, కోడి రెక్కల రాజారావు, కోట శంకర్, పాలెం సత్యనారాయణ, మునిగెల రామారావు, మునిగల భద్రం, పూజారి రాము, మడివి దేవయ్య, ఎలకమ్ రామయ్య, సబ్కా ఎర్రయ్య, సోడి కన్నయ్య, కాకర్ల అన్న సూర్య, పయ్యావుల జయమ్మ, పోడియం ఆదిలక్ష్మి, పూజారి లక్ష్మి, మోట్ల ఆదిలక్ష్మి, నూప రాము, కట్ల ముత్తయ్య, సోడి జోగయ్య, సూదుల నరసయ్య, కోటి ముత్యాలరావు, మంగమ్మ, నరసమ్మ, భద్రం, వసంత్, ప్రశాంత్, అన్నపూర్ణ, పద్మ, వామన రావు, రామకృష్ణ, తులసి, రజని, ముద్దయ్య, బాలరాజు, నాగేశ్వరరావు, కారం వెంకటేశ్వరరావు, రామ్మూర్తి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం లింగాపురం గ్రామంలో బుధవారం జరిగిన భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రజలకు, రైతులకు భూభారతి చట్టం వరమని, ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. మండల అధికారులు, మండల నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన చేస్తూ దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భూభారతి చట్టాన్ని రైతులు, భూ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న బాధితులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని మారేడుబాక గ్రామపంచాయతీ పరిధిలో గల పాతమారేడుబాకలో గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం వలన రైతులకు, ప్రజలకు ఎటువంటి ప్రయోజనాలు ఉంటాయో వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రైతుల సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

- అత్యంత పారదర్శకంగా భూ భారతి చట్టం అమలు
- రెండవ రోజు 228 మంది రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ
- కామేపల్లి తాసిల్దార్ సిహెచ్.సుధాకర్

కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:



రైతుల సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధా కర్ తెలిపారు. కామేపల్లి మండలం ఊటు కూరులో బుధవారం నిర్వహించిన రెవె న్యూ సదస్సుల్లో రైతులకు రెవెన్యూ సద స్సుల ప్రాధాన్యత, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించా రు. అదేవిధంగా లాల్య తండా లో కూడా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సద స్సులలో డిటి రఫీ, ఆర్ఐ లు సక్రు నాయ క్, విజయ, రెవెన్యూ సిబ్బంది బావ్ సింగ్, మోసం రవి, కన్నమాల శ్రీను, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహం తీరేది ఎన్నడూ ? -సీపీయం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని చిన్నమిడిసిలేరు గ్రామంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంచినీళ్ల సమస్యపై, అంతర్గత డ్రైనేజీలు, మిషన్ భగీరథ నీళ్ల విషయంపై గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరికు సమస్యలకు కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకుడు బందెల చంటి మాట్లాడుతూ .. ఈ గ్రామంలో దాదాపు మూడు నెలల నుండి చేతి పంపులు చెడిపోయి ఉండటం వలన నీళ్లు లేక ఈ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, హెవీ వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ నీళ్లు మాత్రం రావడం లేదని మిషన్ భగీరథ నీళ్లు గ్రామంలో సగభాగం మాత్రమే వస్తున్నాయని, గ్రామంలో మూడు బోట్ల చేతిపంపులు పాడైపోయి ఉన్నాయని, చేతిపంపులలో నీళ్లు రాక, మిషన్ భగీరథ నీళ్లు రాక, మరి గ్రామ ప్రజలు నీళ్లుఎక్కడినుంచి తెచ్చుకొని తాగుతారని ప్రశ్నించారు. కనీసం గ్రామపంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది ట్యాంకుల ద్వారా కూడా నీళ్లందించే పరిస్థితి లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని గ్రామ సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన పంచాయతీ సెక్రెటరీ.... రెండు రోజులలో మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా నీళ్లు అందిస్తామని, హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు శ్యామల చంద్రం, సమ్మక్క, ముత్తయ్య, ఉబ్బ బుజ్జి, బుటారి నాగరత్నం, పర్శిక కుమారి, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

- మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం
- మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకంగా

పండితాపురం సంతలో ప్రచారం




**కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం సంతలో మాదకద్రవ్యాల వినియోగముకు వ్యతిరేకంగా బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మత్తు బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందే శాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యా నికి హానికరం అన్నారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైకు పట్టుకొని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహించారు.

# బత్తుల వెంకటస్వామిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకుల బృందం

- బత్తుల శారద, కార్తీక్ చిత్రపటాలకు నివాళులు



**కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ బీసీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు బత్తుల వెంకటస్వామిని బి ఆర్ ఎస్ మండల నాయకులు, కార్యకర్త లు బుధవారం పరామర్శించారు. ఇటీ వల వెంకటస్వామి భార్య శారద, కుమా రుడు కార్తీక్ రోడ్డు ప్రమాదంలో దుర్మర ణం చెందడంతో వెంకటస్వామిని పరామ ర్శించారు. శారద, కార్తీక్ ల దశదిన కార్య క్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంక టస్వామిని అధైర్య పడద్దని మనోధైర్యం కలిగి ఉండాలని కోరారు. తామంతా అం డగా ఉంటామని అన్నారు. భార్య, కుమా రుని కోల్పోవడం చాలా బాధాకరమన్నా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాం బాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు తీర్థాల చిదంబర రావు, మండల నాయకులు వడియాల కృష్ణ రెడ్డి, పుచ్చకాయల బా బు, అజ్మీరా రాజు, మాజీ ఉపసర్పంచ్ బ త్తుల పుల్లయ్య, చిప్పలపల్లి శ్రీనివాసరావు, దుద్దుకూరు రాంబాబు, జెల్లి రాములు, మేదర శ్రీనివాస్, మంద రాజు, ఆదూరి ప్రసాద్, పాలెం మధు, గండమాల రమే ష్, అజ్మీరా రవి, చిపల్లపల్లి పుల్లయ్య, యాదగిరి, రామకృష్ణ, పుచ్చకాయల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ, బిజెపి ఓబీసీ సెల్ జిల్లా నేత వేముల వెంకటనారాయణ, వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షు లు రాయల వీరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రాం బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

**అశ్వరావుపేట రూరల్ జూన్4 ప్రభాతవార్త**



స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం మండల పరిధిలోని జమ్మిగూడెంలో జరిగిన భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులో గ్రామస్తులు రైతులు అందజేసిన దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు. గతంలో ధరణితో ఇబ్బందులు పడ్డ రైతాంగానికి ఈ చట్టం ద్వారా ఆ ఇబ్బందులు తొలుగు తాయని అన్నారు. రైతులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకొని సమస్యలపై దరఖాస్తులను అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 32 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, జూన్ 4 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 32 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ లు జి. విజయ, తుంగ రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ముగ్గురిని (3) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఇరవై తొమ్మిది మంది (29) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు.

# ఎస్సైను సన్మానించిన బీఆర్ఎస్ నేతలు

**కారేపల్లి జూన్ 4 ప్రభాతవార్త :**



సింగరేణి మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బైరా గోపిని మండల బి ఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి శాలువ కప్పి సన్మానించారు. గతంలో పనిచేసిన ఎస్ఐ బదిలీపై వెళ్లగా ఎస్సైగా బైరా గోపి విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్. మాజీ ఎంపీటీసీ జడల వసంతవెంకటేశ్వర్లు. బి ఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్. మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్.కె గౌసుద్దీన్ మాజీ సర్పంచ్. సక్రు. మణికొండ నాగేశ్వరావు. సోందుల నాగరాజు. బానోత్ రాజేష్. రామారావు. మూతి కోటేశ్వరరావు. పొదుగు హరీష్. ఖలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# రాచూరిపల్లిలో ఇంద్రమ్మ గృహాలు శంకుస్థాపన

**దమ్మపేట జూన్ 4 ప్రభాతవార్త**



మండల, పరిధిలోని రాచూరుపల్లి పంచాయితీ లచ్చాపురం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశాకమిటీ సభ్యురాలు యేసు మణి, పంచాయతీ సెక్రెటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాల్గొని ప్రారంభించారు. అనంతరం యేసుమణి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని ఈ ప్రభుత్వానికి జెండా కన్నా ఎజెండా ముఖ్యమని , మతం చూడం, కులం చూడం ,పార్టీ చూడం, జెండా చూడం, కానీ పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందజేయడమే మా లక్ష్యం అని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నార్లపాటి రాంబాబు సుమాంజలి మాట్లాడుతూ మేము టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మైనప్పటికీ ఈ ప్రజా ప్రభుత్వం మా పేదరికం ని గుర్తించి మాకు ఇల్లు మంజూరు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి మా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. నిరంతర శ్రామికుడు, అనితర సాధ్యుడు, ప్రజా బాంధవుడు, అనునిత్యం ప్రజల కొరకై తపించే నాయకుడు జారే ఆదినారాయణ దొరకడం మా పూర్వజన్మ సుకృతం అని తెలిపారు.

# వడ్లగూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**దమ్మపేట రూరల్, జూన్ 4 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్ర మాని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట శాస్త్రవేత్తలు డాక్టర్ జంపమ్మ, డాక్టర్ శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం వారు సూచించిన ఆరు ప్రధాన అంశాలను రైతులకు వివరించారు. వ్యవసాయంలో రైతులు సాగు ఖర్చును ఎలా తగ్గించుకోవాలో వివరించారు. అవసరం మేరకే రసాయనాలు వాడాలని దీనివల్ల నేల ఆరోగ్యం గా ఉంటుందన్నారు. ఎరువులు తీసుకున్న రైతులు రసీదులను భద్రపరుచుకోవాలని కష్ట కాలాల్లో నష్టపరిహారాన్ని పొందాలని, సాగునీటిని ఆదా చేసి పంట మార్పిడి విధానాన్ని సుస్థిర ఆదాయాన్ని పొందడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం అనే అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకొని దాని ఆధారంగా రసాయన ఎరువులు వాడాలని దీని ద్వారా సాగు ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడులు పొందుతారని డాక్టర్ శిరీష తెలిపారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో భూసార పరీక్ష కేంద్రం నందు రైతులు తమ మట్టి నమూనాలు, భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు సూచించిన సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు , గ్రామ రైతులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులకు భారీగా దరఖాస్తులు

**- రెండవ రోజు 350కిపైగా దరఖాస్తులు**

**కారేపల్లి జూలై 4 ప్రభాతవార్త :**

సింగరేణి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులో రైతుల నుండి రెండవ రోజు 350 కి పైగా దరఖాస్తులు వచ్చాయి. పట్టాదార్ పాస్ పుస్తకాలు సాదా బైనామా వారసత్వాల సంబంధించి నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి బజ్జ తండా కోమట్ల గూడెం కొమ్ముగూడెం గ్రామాల్లో మంగళవారం ఎమ్మార్వో సంపత్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ పి కృష్ణ కుమార్ ల పర్యవేక్షణలో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ రైతులకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించే క్రమంలో నూతనంగా భూభారత్ చట్టం అమలవుతుందన్నారు. వాస్తవంగా సాగులో ఉన్న భూమి కంటే పాసు పుస్తకంలో తక్కువగా నమోదు ఉన్నవారు. సాగులో ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నవారు. క్రమబద్ధీకరణ కాని వారు. ఓఆర్సి రాని ఇనాం భూములు పొందిన రైతులు, టెనెన్సీ ధ్రువపత్రాలు రానివారు సర్వే



డివిజన్ సమస్యలు ఉన్నవారు, భూసేకరణ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు. పాసు పుస్తకంలో ఉన్న సర్వే నంబర్లలో సవరణ, పాసుపుస్తకంలో సర్వేనెంబర్ లేకున్నా, వారసత్వం, భాగం పంపకాలు, సాదా బైనామా కొనుగోలు, పట్టాదారు వివరాలు, పట్టా హక్కుల గురించి లేదా ఇతరులపై ఎలాంటి సందేహాలు ఉన్న వాటిని ఈ సదస్సులో నివృత్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయదారులు మండల పరిధిలో జరిగే భూభారతి సదస్సు ను రైతులు ఉపయోగించుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు, సిబ్బంది వేణుగోపాల్, వెంకట్, చాంద్మియా, కవిత, యాకూబ్ పాషా, శ్రీకాంత్, జ్యోతిబాస్, బాబి తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేతకు ఘన నివాళులు

**- జెండా వేరైనా ఎజెండాతో పని చేసిన వ్యక్తి**

**- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం**

**- మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభ**

**అఖిలపక్ష నేతలు**

**కారేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :**

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా జెండావేరైనా ఎజెండాతో పనిచేసిన వ్యక్తి వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, బానోత్ మదన్ లాల్ అని అఖిలపక్ష నేతలు సంస్మరణ సభలో తెలిపారు. సింగరేణి మండలం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి లో వైఎస్ఎన్ గార్డెన్ నందు జరిగిన సంస్మరణ సభకు హాజరైన పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడిన వ్యక్తి మదన్లాలని కొనియాడారు. నిధుల సమీకరణలో రాజీలేని పోరాటం చేసి కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంతోపాటు వంద్ల పూర్తయ్యేదాకా నిర్విరామంగా కృషిచేసిన వ్యక్తి అని అన్నారు. అభివృద్ధి పనులలో రాజకీయాల కతీతంగా వ్యవహరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి మంజూరు చేయడంతో కోట్లాది రూపాయల పనులు పూర్తి చేసిన ఘనత మదన్ లాల్ కే దక్కుతుందన్నారు. గిరిజన బంజారా జాతిలో పుట్టిన మదన్లాల్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే వారన్నారు. ఎనలేని సేవలు అందించిన మదన్ లాల్ అకాల మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని తెలిపారు. భౌతికంగా మదన్ లాల్ మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి రోజంటూ ఒకటి వస్తుందని కలలో కూడా ఊహించలేదని పలువురు కంటతడి పెట్టారు జన హృదయాల్లో చిరస్థాయిగా



నిలిచిన వ్యక్తికి మరణం లేదని ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మనం ఘన నివాళి అని తెలిపారు. అంతకు ముందు పలువురు నాయకులు మదన్లాల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాజరైన మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, రైతుబంధు మాజీ కన్వీనర్ హనుమకొండ రమేష్, మాజీ ఎంపీటీసీలు జడల వసంత, పెద్ద బోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచులు ఇస్లావత్ బన్సీలాల్, బానోత్ కుమార్, భూక్యా రమణ, గూగులోత్ సక్రూ నాయక్, ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, భూక్య చందు నాయక్, బిఆర్ఎస్ నాయకులు షేక్ గౌస్దీన్, గంగారబోయిన సత్యం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ)మండల కార్యదర్శి వై ప్రకాష్, తేజ నాయక్, అంబేద్కర్ సంఘం నాయకుడు అడ్డెర్ల రాములు, విశ్రాంత ఉద్యోగి బానోత్ రాములు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త

**- అపరిచిత వ్యక్తుల వద్ద విత్తనాలను కొనుగోలు చేయెద్దు**

**- లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి**

**- విత్తనాల ఎంపిక, కొనుగోలులో జాగ్రత్తలు పాటించండి**

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల పరిధిలోని హరిచంద్రపురం, శ్రీ రామ్ నగర్ తండా, రామకృష్ణాపురం గ్రా మాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏ వో బి.తారా దేవి సారధ్యంలో బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తం గా ఉండాలని



మండల వ్యవసాయ అధి కారి బి.తారా దేవి కోరారు. నకిలీ విత్తనాల ను కొనుగోలు చేసి రైతులు నష్టపోవద్దని కోరారు. తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీ లర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చే సి తగిన రసీదులు తీసుకోవాలని సూచిం చారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పు డు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు త యారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేయాలని , అడ్వాన్స్ బుకింగ్ ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరి చిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాల ను కొనుగోలు చేయరాదని, మిరప విత్తనా లలో వైరస్ ను తట్టుకునే రకాలు మూడు సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోల రెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తు ల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్ద ని , అలాంటివి సాగు చేయడం కూడా నేరం అని ఏవో తారాదేవి రైతులకు అవ గాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో రైతులు గుగులోత్ రాందాస్, జర్పుల భాస్కర్, బానోత్ శంకర్, భూక్య అశోక్, జర్పుల దశరథ, భూక్యా కిషన్ , జర్పుల సామ్య తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# అనుమతి ఉన్న కంపెనీల నుండే విత్తనాలను రైతులు కొనుగోలు చేయండి

**తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త**



అనుమతి ఉన్న కంపెనీల నుండే విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని ఏఓ ఎండీ. తాజుద్దీన్, ఎస్సైఎన్. వెంకట కృష్ణ వ్యాపారులకు విజ్ఞప్తిచేశారు. బుధవారం తల్లాడలో ఓ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పకుండా రశీదు పొందాలని, సీడ్ యాక్స్ ప్రకారం రిజిస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. అనుమతి లేని మందులను విక్రయిస్తే చర్యలు తప్పవని వారు డీలర్లను హెచ్చరించారు.

# రెండో రోజు రెవెన్యూ సదస్సులో 209 దరఖాస్తులు

**తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త**

రెవెన్యూ సదస్సులు రెండో రోజు 209 దరఖాస్తులు వచ్చాయి. గోపాలపేటలో కల్లూరు ఆర్డిఓ ఎల్ .రాజేంద్రగౌడ్ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సదస్సులలో ఉండే అధికారులకు తమ సమస్యలను ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి సురేష్‌కుమార్, గిర్దావర్ ఎం. భాస్కర్, కలకొడిమలో జరిగిన కార్యక్రమంలో ఇంఛార్జి డిటి స్టాలిన్, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, జూనియర్ అసిస్టెంట్లు, కోలా వెంకటేశ్వరరావు, రహీం, మీర్జా జాని షరీఫ్, చిట్టెమ్మ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ నెల6న వైరాలో బానోతు మదన్‌లాల్ సంతాప సభ

**వైరా, మే04, ప్రభాతవార్త:**



వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈనెల6న శుక్రవారం నాడు వైరా రింగు రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నారు. బిఆర్ఎస్ శ్రేణులు మదన్‌లాల్ అభిమానులు, ప్రతిఒక్కరూ ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 9గంటలకు సంతాప సభ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు...

**- సత్తుపల్లి వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త :*





ఎన్నికలలో చేసిన వాగ్దానంలో భాగమైన పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ను సత్తుపల్లి మున్సిపాలిటీలో 1, 2, 3, 4, 17 వార్డులలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఫైవార్డులలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గూడు లేక నిరుపేదలైన ప్రజలు పదేళ్ల కాలం నుంచి ఎదురు చేస్తున్న ఈ పథకం ఇందిరమ్మ పాలనలోనే నిరుపేదలకు అందుతుందని ఆమె అన్నారు. రాష్ట్రం ఎంత అప్పులు ఊబిలో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం ద్వారా పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రవేశపెట్టడంతో నిరుపేదలు పండగ వాతావరణంలా ముందుకొచ్చి ఇల్లు స్వయంగా నిర్మించుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహిస్తున్నామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దీవించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె నరసింహ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు హౌసింగ్ ఏఈ పవన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, తోట సుజలా రాణి, మందపాటి పద్మావతి జ్యోతి, దూదిపాల రాంబాబు, పింగళి శామ్యూల్, కమల్ పాషా, మానుకోట ప్రసాదు, తదితర అధికారులు అనది కారులు హాజరైన వారిలో ఉన్నారు.

# బదిలీ అయిన మేనేజర్ దుర్గాప్రసాద్ రావు కు సన్మానం...

**- సన్మానిస్తున్న ఐఎన్టీయూసీ నాయకులు....**

*సత్తుపల్లి జూన్ 4 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ దుర్గాప్రసాద్ రావు బదిలీపై క్వాలిటీ కొత్తగూడెం రీజియన్ ( కార్పొరేట్ ) ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ పాల్గొని బుధవారం పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరంతీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ మేనేజర్ దుర్గాప్రసాద రావు సుమారు ఎనిమిది సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇన్చార్జిగా , సేఫ్టీ ఆఫీసర్ గా ప్రస్తుతం ఆపరేషన్ మేనేజర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి, ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. ఉద్యోగులతో కలిసిమెలిసి, వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇంచార్జి నుండి ఆపరేషన్ మేనేజర్ గా ప్రమోషన్ వచ్చినప్పటికీ ఉద్యోగులతో కలిసి సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషి చేసేవారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. పనుల పట్ల నిబద్ధత, అంకితభావం ఓర్పు, నేర్పు, క్రమశిక్షణ, నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి, కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐ వి రెడ్డి, సురేష్, కమిటీ నాయకులు రఫీ, కిషన్ రావు, తిరుమల రావు, రమేష్, మున్వర్ ఖాన్, రాము, లక్ష్మణ్, మురళి, కట్ట కృష్ణ, లింగమూర్తి, రాజశేఖర్, శేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

**- నరసింపురం రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ అనంతరాజు వెల్లడి**

*చింతకాని ప్రభాతవార్త జూన్ 4 :*



భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు బుధవారం నరసింహపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు ను నిర్వహించారు భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోయం రఘు ,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రెవెన్యూ సదస్సులు వల్ల ప్రజలకు ఏమి ఒరుగునో?

*పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 04:*



రెవెన్యూ యంత్రాంగం మీద వారి పని మీద ప్రజలు ఎప్పుడో నమ్మకం కోల్పోయారు.అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మేము ధరణి పోర్టల్ ను ఎత్తివేసి దానిలో ఉన్న సమస్యలు పునరావృతం కాకుండా ధరణి కంటే మెరుగైన సేవలు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పాత సీసాలో కొత్త మందుగానే ఉందంటూ రైతాంగం పెదవిరుస్తున్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఇప్పటికే రెవెన్యూ సమస్యలపై రెండు మార్లు ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించి వాటిని బుట్టదాఖలు చేసిన సంగతి జగమెరిగిన సత్యమే. ప్రత్యేకంగా రైతుల పట్టాదారు పాసుబుక్కుల సమస్యలపై వారం రోజులు ప్రత్యేక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల్లో ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారో వారికే తెలియాలి.మంగళ వారం నుండి ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాలకు బయలుదేరిన రెవెన్యూ అధికారులకి ప్రతి గ్రామం నుండి వందల కొద్దీ దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో ఎన్ని పరిష్కారం చేస్తారో వేచి చూడటం తప్ప చేసేది లేదు. నిత్యం ఏదో ఒక హడావుడి ధరఖాస్తులు, జిరాక్సులు తప్ప దరఖాస్తుల ద్వారా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై కూడా గ్రామాల్లో పూర్తిస్థాయిలో రైతులకు సమాచారం లేకపోవడం వల్ల రైతాంగం కొంత ఇబ్బంది గురవుతున్నారు.సదస్సులు పూర్తి అయిన కొన్ని గ్రామాల్లో అనేక మంది రైతులకు ఏమి జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి.గంపెడు ఆశతో సదస్సులు వెళ్ళిన వారికి అధికారులు చెప్పే సమాధానం తో నిరుత్సాహంగా వెను దిరిగి వెళ్ళటం రైతులు వంతు అవుతుంది.రోగానికి మందు ఇవ్వని కాడికి తరాలు గడిచినా, సంవత్సరాలు గడిచినా ఒరిగేది శూన్యం.రైతాంగం సమస్యలుకు ఈ సారి అయినా పరిష్కారం చూపాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సిపిఐ గ్రామ శాఖ మహాసభ

*పాల్వంచ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త:*




పాల్వంచ మండలం రంగాపురం సిపిఐ గ్రామ శాఖ మహాసభ మాలత్ హరి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభ కి ముఖ్య అతిథిగా సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ. రంగాపురం పంచాయతీలో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పంచాయతీలో పేరుకుపోయిన సమస్యలన్నీ గుర్తించి ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని శాఖ సభ్యులందరూ పట్టుదలతో పని చేయాలని మన పార్టీ మరింత బలపడేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు మాజీ సర్పంచ్ మాలత్ హరి. బానోత్ హతీరామ్. మాలోత్ చంద్రు గోపి తదితరులు పాల్గొన్నారు. నూతన.సిపిఐ శాఖ కార్యదర్శిగా మాలో త్ హరి. సిపిఐ సహాయ కార్యదర్శిగా బానోత్ హతీరాం మరో 9 మంది నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# దేవుని ఆలయా అభివృద్ధికి విరాళాల వరాలు..

**- బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ**

**- అడిగిన దానికంటే రెట్టింపు విరాళాలు అందించిన తన దాన గుణాన్ని చాటుకున్న కందాళ..**

తిరుమలాయపాలెం, జూన్ 04 (ప్రభాతవార్త) :





అడిగితే దేవుడు వరాలు ఇస్తాడో లేదో తెలియదు గానీ, బి.ఆర్.ఎస్ పార్టీ పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మాత్రం, ఆలయ అభివృద్ధిలకు పాలేరు ప్రజలు అడిగిన వెంటనే దేవుడి కన్నా వేగంగా, విరాళాల వరాలు కురిపిస్తున్నారు.పదవిలో ఉన్నా లేకున్నా పార్టీలతో, కుల,మతాలతో, సంబంధం లేకుండా, ఎవరు ఏ సహాయం అడిగినా కాదనకుండా చేస్తున్నారు. గతంలో శాసన సభ్యుడుగా ఉన్న సమయంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు నియోజవర్గ ప్రజలకు అందించారు.అలాగే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని మరోసారి నిరూపితమైంది. తిరుమలయపాలెం మండలం, బంధంపల్లి గ్రామంలో నిర్వహించే బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి, ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి రూ.50,000 /- విరాళాలు అడగగా, ఇస్తానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, బంధంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరై ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆ గ్రామంలో నిర్మించిన ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి,బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి ఇస్తానన్న విరాళాల కంటే రెట్టింపు, రూ.1,00,000/ (లక్ష ) అందజేసి తన దాన గుణాన్ని చాటుకున్నారు. దీంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. ఒక ఐదు సంవత్సరాలు మంచి మనసున్న నేతను కోల్పోయామని గ్రామస్తులు బాధపడుతూ, జై కందాళ అంటూ నినాదాలు తెలిపారు. ఈ సందర్భంగా, కందాళ మాట్లాడుతూ..గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలు గ్రామస్తుల మధ్య ఐక్యతను పెంపొందించేలా ఉండాలని, అందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క గ్రామంలో నా సహాయాలు అందయని, నేను ఎవరికీ ఏ సహాయం చేయాలన్నా, నాకు పదవులతో, పార్టీలతో, సంబంధం ఉండదని తెలిపారు. కొందరు పదవుల కోసమే సహాయాలు చేస్తారని, పదవుల వచ్చిన అనంతరం ప్రజలను మర్చిపోతారని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, బీరోలు మాజీ సర్పంచ్ వంచర్ల సత్యనారాయణ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, బండారు దేవేందర్ రెడ్డి, మొకెర్ల ప్రభాకర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బోడపట్ల సతీష్‌పై ఆశావర్కర్ల బృందం ఫిర్యాదు.!

తిరుమలాయపాలెం, జూన్ 04 (ప్రభాతవార్త) :



తిరుమలయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడపట్ల సతీష్ అనే విలేకరు పై తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ లోని ఫిర్యాదు నమోదయింది. వివరాలు ఇలా ఉన్నాయి, తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానలు, ఉప కేంద్రాలలో విధులు నిర్వహించే ఆశ వర్కర్లపై అసత్య వార్త ప్రచురితం రాశాడనే నేపథంతో బుధవారం ఆశ వర్కర్ల బృందం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లోని అదనపు ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న రామలింగారెడ్డికి ఫిర్యాదును అందించారు.ఫిర్యాదు పై విచారణ జరిపి నిజనిర్ధాలు తేలుస్తామని ఆయన తెలిపారు.

# బచ్చోడులో భూ భారతీ చట్టం అవగాహన సదస్సు

**- పాల్గొన్న మండల రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు**

తిరుమలాయపాలెం, జూన్ 04 (ప్రభాతవార్త) :



మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మండల రేవేన్యు శాఖ అధికారుల ఆధ్వర్యంలో భూ భారతీ చట్టం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రేవేన్యు డిప్యూటీ తహశీల్దార్ జి.సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి.లక్షణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సును నిర్వహించి స్థానిక ప్రజల రేవేన్యు సమస్యలను దరఖాస్తు ద్వారా తిసుకోవడం జరిగిందనీ, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని, బచ్చోడు రేవేన్యు పరిధిలో 95 దరఖాస్తును ప్రజల నుంచి నేరుగా స్వికరించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాధిక, జ్యోష్న, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్ ,ఏఈఓ రమేష్, యువజన కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ గుగులోత్ సురేష్ నాయక్, జక్కుల యాదగిరి, అంగిరేకుల రమణ, రమేష్,వెంకన్న, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్పీబి జయంతి

పాల్వంచ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త:



గాన గంధరవుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా పాల్వంచ ఒడ్డు గూడెం ఖాసిం ఇంటి వద్ద బాలు గారి చిత్రపటానికి ముందుగా పూలమాలవేసి గణ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం లేకపోయినా ఆయన పాడిన 43 వేల పాటలు అన్ని భాషల్లో మన ముందు ఇంకా సజీవంగా మిగిలి ఉన్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు భాష మోలా మీరా వసంత కుమార్ రసూల్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## కేవిఎల్ ఆశయాల సాధన కోసం ఉద్యమంచాలి

నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్తః




పిడిఎస్‌యు జిల్లా నాయకుడు కే.వెంకటేశ్వర్లు (కేవిఎల్) ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని కేవిఎల్ సహచరులు, మిత్రులు, బంధువులు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు పిడిఎస్‌యు జిల్లా నాయకుడు, అమరజీవి స్వర్గీయ కే.వెంకటేశ్వర్లు (కేవిఎల్) 41వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సహచరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవిఎల్ సమాధి వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సహచరులు పగిడికత్తుల వెంకటేష్, పగిడికత్తుల నాగేశ్వరరావు, కొలికపొంగు వీరబాబు, కృష్ణ, బొజ్జ వెంకన్న, ఎన్.భాగ్యలక్ష్మి, కే.వెంకన్న, పగిడికత్తుల ఈదయ్య, నందిగామ కుటుంబరావు, వసంత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి ఆహ్వాన పత్రికను అందచేసిన కాంగ్రేస్ నేతలు

నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్తః



గువ్వలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మతల్లి విగ్రహ పున్నప్రతిష్టా కార్యక్రమంకు హాజరుకావాలని కోరుతూ ఆగ్రామ గంగమ్మతల్లి విగ్రహ పున్నప్రతిష్టా నిర్వాహక కమిటి సభ్యులు, కాంగ్రేస్ నాయకులు లిక్కి వీరబాబు, అంగడాల యర్రయ్య బుధవారం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంను వేగవంతంగా పూర్తి చేయండి

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల వెల్లడి**

నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్తః



ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు బుధవారం గువ్వలగూడెం గ్రామ నందుఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందించిన సేవలకు ధన్యవాదాలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**12 మంది ఉద్యోగుల రిటైర్మెంట్**

**ప్రస్థానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**



*ఖమ్మం, జూన్ 04, (ప్రభాత వార్త) :*

దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవీశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హోదాలో పనిచేసిన యం. మోహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ..పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు. జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల పేరిట అక్రమం..!!?

**అడ్డగోలుగా అనుమతులిచ్చారు..**

**ఆవైపు కన్నెత్తి చూడకుండా ఉన్నారు**

**తవ్వుకున్నోళ్ళకు**

**తవ్వుకున్నంత మట్టి**

**నీటిపారుదల శాఖ**

**అధికారుల తీరుతో**

**పాలేరు రిజర్వాయర్ కు**

**పొంచి ఉన్న ముప్పు**

**తనకు సరిపోయినంక..ఊర్లో ట్రిప్పుల లెక్క విక్రయం**

**ఇదేమని అడిగితే నేను పొలిటికల్ లీడర్ను**

**బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు లేకుండా...**

**అధికారులు మట్టి తరలించడానికి ఎలా**

**అనుమతులిచ్చారో..**

**మిస్టరీగా మారిన మిలియన్ డాలర్ల ప్రశ్న..?**

**కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలంటున్న**

**మండల ప్రజలు**



*కూసుమంచి, జూన్ 4 (ప్రభాతవార్త) :*

అధికారులు అనుమతులిచ్చారని చెబుతూ పెద్దఎత్తున మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి నిత్యం అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. నీటిపారుదలశాఖ నుంచి కొన్ని ట్రాక్టర్ల మట్టి తీసుకునేందుకు అనుమతులు తీసుకొని వాటిమీదే రోజులతరబడి వందలట్రక్కుల మట్టిని తీసుకెళుతున్నారు. అక్కడనుంచి తరలలిస్తున్న మట్టి కూడా ఇంతవరకు అనుమతులు కూడా రాని ఓ కళ్యాణమండపం (కమర్షియల్ బిల్డింగ్) నిర్మాణానికి తరలిస్తుండడంతో అధికారులు ఎంత గాఢనిద్రలో ఉన్నారో ఇట్టే అర్థమవుతుంది. మట్టి తోలేందుకు అనుమతులు ఇవ్వాలంటే ఆ మట్టి ఎక్కడకు తరలిస్తున్నారు, ఏసమయంలో తోలాలి, చెరువులో ఎంత లోతు వరకు తోడాలి, ఎంత వెడల్పు, అనేది పక్కాగా అధికారులు దగ్గరుండి మార్కింగ్ చేసి పర్యవేక్షి ంచాలి. కానీ పాలేరు రిజర్వాయర్ నుంచి మట్టి తరలించడానికి అనుమతులు ఇచ్చిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటో అంతుచిక్కని ప్రశ్న.. మట్టి తరలించడానికి అక్రమంగా తీసుకున్న అనుమతులు చూపించి వందల ట్రక్కుల మట్టి తరలించడంతో మండల ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నేను పొలిటికల్ లీడర్ను...తాను అధికార పార్టీ నాయకుడ్నని, అధికారులు, గ్రామస్తులు ఎవరైనా నామాట వినాల్సిందేనని మట్టి తరలించే వ్యక్తి బహిరంగంగా ప్రకటించుకోవడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పాలేరు నియోజకవర్గం రాష్ట్ర మంత్రి వర్గంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూ, తనకంటూ ఓ ప్రత్యేకత ముక్కుసూటి వ్యక్తిగా పేరు ఘడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక వేదికలపై అధికారులు నియమనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా ఉపేక్షి ంచేది లేదని చెబుతున్నా కూసుమంచి మండలంలో మాత్రం అధికారులు పెడచెవిన పెడుతున్నారనేది నాయకన్ గూడెంలో అనుమతులు రాని, అందునా కుంటలో కడుతున్న ఓ కళ్యాణమంటపానికి మట్టి తోలేందుకు అనుమతులివ్వడం దేనికి సంకేతమో అర్థంకాని ప్రశ్నగా నిలుస్తుంది. అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..చెరువు శిఖంలో కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్న వ్యక్తికి కనీసం ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) తెల్సుకుండా నీటిపారుదల శాఖ అధికారులు, ఓ చెరువును పూడ్చడం కోసం మరో చెరువునుంచి మట్టి తోలేందుకు అనుమతులు ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే క్షేత్ర సందర్శన చేసి, విచారణ చేపట్టి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన డీఈ, ఈఈలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఖమ్మం బాలిక అరుదైన రికార్డు

*ఖమ్మం విద్యా విభాగం జూన్4, (ప్రభాత వార్త):*





ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్డు లో భవిష్య ఆర్ట్ క్లాసెస్ నిర్వాహకురాలు బండి మహితా రెడ్డి 5 గంటలకు గాను 4.50 నిమిషాల వ్యవధిలో 30 చిత్రపటాలను చిత్రించి అరుదైన ఘనతను సాధించేందుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి సమర్పించారు. ఈ రికార్డుని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అంగీకరించారు ఖమ్మానికి చెందిన బండి మహిత ఈ యొక్క విజయాన్ని సాధించడం పట్ల భవిష్య మెడికల్ అకాడమీ చైర్మన్ బండి రాంరెడ్డి, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

*కొత్తగూడెం, జూన్ 4 (ప్రభాతవార్త):*



భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్టీషన్ చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

